

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 196 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 24 నవంబర్ 2025 | వెల : 4/-




# రిజర్వేషన్ల లెక్కలు తేలేనా?

## శరవేగంగా పంచాయతీ ఎన్నికల దిశగా అడుగులు

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా రంగం సిద్ధం
- కేబినెట్ మీటింగ్ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్
- రిజర్వేషన్ల వివాదాన్ని అధిగమించేలా ప్రభుత్వం ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్లబోతోంది? అన్నదీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.
- ఇక మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాలు త్వరలోనే ఖరారు

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా రంగం సిద్ధం చేస్తోంది. కేబినెట్ మీటింగ్ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ కాబోతోంది. రిజర్వేషన్ల వివాదాన్ని అధిగమించేలా ప్రభుత్వం ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్లబోతోంది? అన్నదీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లేందుకు ఇప్పటికే గతంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో సర్కార్ నిర్ణయం తీసుకుంది. బీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం సాధ్యం కాకపోవడంతో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని - మిగతా3లో

తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై

# హ్యాకర్ల పంజా



- ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలు
- తెలంగాణ మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులపై సైబర్ దాడి
- ఎస్బీఐ కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసపూరిత సందేశాలు
- హానికరమైన ఏపీకే ఫైల్స్ ద్వారా వ్యక్తిగత వివరాల చోరీ
- గుర్తుతెలియని లింక్స్ క్లిక్ చేయొద్దని పోలీసుల హెచ్చరిక




## సరిహద్దులు మారవచ్చు.. సింధ్ భారత్‌లోకి తిరిగి రావచ్చు

- నాగరికత పరంగా సింధ్ ఎల్లప్పుడూ భారతదేశంలో భాగంగా ఉంటుంది
- సింధ్ భూమి నేడు భారత్‌లో భాగం కాకపోవచ్చు
- కానీ నాగరికత పరంగా సింధ్ ఎల్లప్పుడూ భారతదేశంలో భాగంగా ఉంటుంది.
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

అంతర్జాతీయ స్థాయిలో

# గ్లోబల్ సమ్మిట్

- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో సీఎం పర్యటన
- ఫ్యూచర్ సిటీలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు పరిశీలన
- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన సీఎం
- పాస్‌లు లేకపోతే నో ఎంట్రీ




హైదరాబాద్

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్లోబల్ సమ్మిట్?కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు రావొద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉందని, ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రేవంత్ రెడ్డి ఇవాళ పరిశీలించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ - మిగతా3లో

# పోలీసే గురువు

- ఏటీఎం వ్యాన్ నుంచి రూ.7.11 కోట్ల లూటీ... దొంగలకు శిక్షణ ఇచ్చింది కానిస్టేబులే!
- బెంగళూరు ఏటీఎం వ్యాన్ దోపిడీ ఘటనలో కానిస్టేబులే సూత్రధారి
- దొంగల ముఠా ఏర్పాటు చేసి 15 రోజుల పాటు శిక్షణ
- 72 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు




వచ్చే ఎన్నికల్లో డీఎంకే చిత్తుగా

# ఓడిపోవడం ఖాయం




- డీఎంకే ర్యాడికల్స్‌కు అడ్డాగా మారిపోయింది
- ఆ పార్టీ ప్రజలను విడదీసే రాజకీయాలు చేస్తోంది
- వారసత్వ రాజకీయాలతో పాటు దోపిడీ భావజాలం డీఎంకే స్వభావం
- టీవీకే పార్టీ సమానత్వం కోసం స్పష్టమైన విధానాలను ముందుకు తీసుకొస్తోంది
- టీవీకే పార్టీ అధినేత, సినీనటుడు విజయ్..



# బంగాళాఖాతంలో 'సెన్యార్'

- ముంచుకొస్తున్న తుపాను ముప్పు
- బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం
- రాగల కొన్ని రోజుల్లో తుపానుగా మారే అవకాశం
- అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక
- తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి

# పోలీసే గురువు



నగరంలో సంచలనం సృష్టించిన ఏటీఎం వ్యాన్ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఓ పోలీస్ కానిస్టేబులే సూత్రధారిగా వ్యవహరించి, దొంగల ముఠాకు శిక్షణ ఇవ్వడం విస్మయానికి గురిచేస్తోంది. నవంబర్ 19న డెయిరీ సర్కిల్ ఫ్లైఓవర్‌పై జరిగిన ఈ దోపిడీలో రూ.7.11 కోట్లు అపహరణకు గురవగా, ఇప్పటివరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.6.29 కోట్లను స్వాధీనం చేసుకున్నారు.

**సినిమా ఫక్కీలో దోపిడీ**

సీఎంఎస్ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (%జమీా%)కు చెందిన నగదు వ్యాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దోపిడీ జరిగింది. ఫ్లైఓవర్‌పై వ్యాన్‌ను అడ్డగించిన 6 నుంచి 8 మంది సభ్యుల ముఠా, తాము 'ఆర్‌బీఐ అధికారులుగా' పరిచయం చేసుకుంది. డ్రైవర్‌ను నమ్మించి, వ్యాన్‌లోని నగదును కొల్లగొట్టింది. ఈ కుట్రలో ముగ్గురు కీలక సూత్రధారులు కాగా, మిగిలిన వారు వారికి సహకరించారు. దోపిడీ అనంతరం ముఠా నగరం విడిచి పరారైంది.

**పోలీసే గురువు**

ఈ దోపిడీకి గోవిందపుర పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అన్నప్ప నాయక్ మాస్టర్‌మైండ్‌గా వ్యవహరిం చాడు. మూడు నెలల పాటు పక్కా ప్రణాళికతో, దొంగల ముఠాకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాడు. సీసీటీవీ కవరేజ్ లేని ప్రాంతాలను గుర్తించడం, దోపిడీ అనంతరం ఆధారాలు వదలకుండా ఎలా తప్పించుకోవాలనే దానిపై 15 రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు విచారణలో తేలింది. ఈ కుట్రలో కంపెనీ ఉద్యోగుల ప్రమేయం కూడా బయటపడింది. సీఎంఎస్ కంపెనీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ గోపాల్ ప్రసాద్, క్యాష్ వ్యాన్ వెళ్లే మార్గం, సమయం వంటి రియల్‌టైమ్ సమాచారాన్ని ముఠాకు అందించాడు. కంపెనీ మాజీ ఉద్యోగి ఎక్సావియర్, దోచుకున్న డబ్బును నగరం దాటించడంలో కీలక పాత్ర పోషించాడు.

**ఆరు రాష్ట్రాల్లో వేట.. 72 గంటల్లో ఛేదన**

కేసును సవాలుగా తీసుకున్న బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ), సౌత్ డివిజన్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. కేరళ, తమిళనాడు, గోవా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా ఆరు రాష్ట్రాల్లో 200 మంది పోలీసులు ఏకకాలంలో గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, ఫోన్ డేటా, మానవ ఇంటెలిజెన్స్ సహాయంతో కేవలం 72 గంటల్లోనే ప్రధాన కుట్రదారులైన అన్నప్ప నాయక్, గోపాల్ ప్రసాద్, ఎక్సావియర్‌లను బెంగళూరులో అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.5.76 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఓ లాడ్జ్‌లో నవీన్, నెల్సన్‌లను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.53 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. దోపిడీకి ఉపయోగించిన ఎస్‌యూవీ వాహనాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో పగిలిపోయిన క్యాష్ చెస్టులతో గుర్తించారు. పరారీలో ఉన్న రవి సహా మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమాంత్ కుమార్ సింగ్, సీఎంఎస్ కంపెనీ ఆర్‌బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించిందని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ దోపిడీ జరిగిందని ఆరోపించారు. కంపెనీ లైసెన్సును రద్దు చేయాలని సిఫార్సు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా మిగిలిన రూ.82 లక్షల కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# పారిశ్రామిక ప్రాంతంలో గాలి కాలుష్యం..
# 15 మంది పిల్లలతో సహా 22 మంది ఆసుపత్రిపాలు

**జైపూర్:** పారిశ్రామిక ప్రాంతంలో గాలి కాలుష్యం వల్ల స్థానికులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. 15 మంది పిల్లలతో సహా 22 మంది అస్వస్థత చెందారు. ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విషపూరితంగా మారిన గాలి కాలుష్యానికి కారణంపై దర్యాప్తు చేస్తున్నారు. రాజస్థాన్‌లోని సికర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం సికర్‌లోని పారిశ్రామిక వాడలో విష వాయువులు వెలువడ్డాయి. గాలి కాలుష్యం వల్ల స్థానికులు అస్వస్థత చెందారు. 15 మంది పిల్లలతో సహా 22 మంది ఆసుపత్రిలో చేరారు. కాగా, సికర్ జిల్లా అదనపు కలెక్టర్ రతన్ లాల్ వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. అస్వస్థతకు గురైన పిల్లలు, పెద్దల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నదని వివరించారు. మరోవైపు పారిశ్రామిక ప్రాంతం సమీపంలోని కొలిమిలో బట్టలు తగులబెట్టడం గాలి కాలుష్యానికి కారణంగా తెలుస్తున్నదని ఏడీఎం రతన్ లాల్ తెలిపారు. కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, ఆదివారం సికర్‌లో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. గాలి నాణ్యత సూచిక 172గా ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు బులెటిన్ పేర్కొంది.




# బంగాళాఖాతంలో 'సెన్యార్'

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్ భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దశలవారీగా బలపడనున్న వ్యవస్థ**

ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు. తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతం.



**అధికార యంత్రాంగం అప్రమత్తం**

ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

**అండమాన్‌కు భారీ వర్ష సూచన**

తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

**గమనంపై వీడని ఉత్కంఠ**

ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు. అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అనవసరమైన ఆందోళనకు గురికావొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచించారు.

## చండీగఢ్‌పై సవరణ బిల్లు.. కేంద్రానికి సీఎం హెచ్చరిక


**చండీగఢ్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పంజాబ్ రాజధాని చండీగఢ్‌ను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సంచలన ఆరోపణలు చేశారు. పంజాబ్, హర్యానా ఉమ్మడి రాజధాని చండీగఢ్ లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణం 131 సవరణ బిల్లును కేంద్రం తేవడం చర్చకు దారి తీసింది. ఇక, ఈ బిల్లును పంజాబ్‌లోని అన్ని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంజాబ్, హర్యానా ఉమ్మడి రాజధాని చండీగఢ్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకుగానూ రాజ్యాంగంలోని అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రానుంది. ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్రం నిర్ణయంపై పంజాబ్‌లోని పార్టీలు మండిపడుతున్నాయి. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి.

**భగవంత్ మాన్ ఆగ్రహం..**

ఈ బిల్లుపై తాజాగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ..'చండీగఢ్‌తో పంజాబ్‌కు విడదీయరాని బంధం ఉంది. పంజాబ్‌కు దానిపై హక్కు కూడా ఉంది. చండీగఢ్ నగరాన్ని నిర్మించేందుకు పంజాబ్‌లోని పలు గ్రామాలను నాశనం చేశారు. అభివృద్ధి కోసం ఎంతో చేశారు. చండీగఢ్ నగరాన్ని ఏ మాత్రం వదులుకునే ప్రసక్తే లేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోంది. ఈ నిర్ణయాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకొంటాం' అని హెచ్చరించారు.

మరోవైపు.. ఆప్ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని అభివర్ణించారు. నియంతృత్వం ఎదుట పంజాబ్ ఏనాడు తలవంచలేదని చరిత్ర చెబుతోందని పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని.. దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక, చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, లక్షద్వీప్, డామున్-డయ్యూ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలోనే ఉన్నాయి.

## సరిహద్దులు మారవచ్చు..
## సింధ్ భారత్‌లోకి తిరిగి రావచ్చు




**న్యూఢిల్లీ:** దేశ సరిహద్దులు మారవచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అలాగే పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతం కూడా భారత్‌లోకి తిరిగి రావచ్చని అన్నారు. నాగరికత పరంగా సింధ్ ఎల్లప్పుడూ భారతదేశంలో భాగంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. 1947లో దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌కు వెళ్లిన సింధ్ ప్రాంతం, సింధూ నది గురించి ఆయన ప్రస్తావించారు. 'సింధ్ భూమి నేడు భారత్‌లో భాగం కాకపోవచ్చు. కానీ నాగరికత పరంగా సింధ్ ఎల్లప్పుడూ భారతదేశంలో భాగంగా ఉంటుంది. ఈ భూమి విషయానికొస్తే సరిహద్దులు మారవచ్చు. ఎవరికి తెలుసు, రేపు సింధ్ మళ్ళీ భారతదేశానికి తిరిగి రావచ్చు' అని అన్నారు. కాగా, బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ గురించి ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. ఆయన పుస్తకంలో సింధ్ హిందువుల గురించి రాసినట్లు తెలిపారు. 'సింధ్ హిందువులు, ముఖ్యంగా ఆయన తరానికి చెందినవారు, ఇప్పటికీ భారతదేశం నుంచి సింధ్ విడిపోవడాన్ని అంగీకరించడం లేదు. సింధ్‌లోనే కాదు, భారతదేశం అంతటా హిందువులు సింధూ నదిని పవిత్రంగా భావిస్తారు. సింధ్‌లోని చాలా మంది ముస్లింలు కూడా సింధూ నది నీరు మక్కాలోని ఆబ్-ఎ-జంజామ్ కంటే తక్కువ పవిత్రమైనది కాదని విశ్వసిస్తారు. ఇది అద్వానీ పుస్తకంలోనిది. సింధూ నదిని పవిత్రంగా భావించే మన సింధ్ ప్రజలు ఎల్లప్పుడూ మన సొంతమే. వారు ఎక్కడ ఉన్నా ఎల్లప్పుడూ మనవాళ్ళే' అని అన్నారు.

## భారత్ ఒక హిందూ దేశం

**ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్**

**దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్**

**భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు**

**సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్**

**లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు**



భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు. పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

## వచ్చే ఎన్నికల్లో డీఎంకే చిత్తుగా ఓడిపోవడం ఖాయం



చెన్నై: కరూర్‌లో జరిగిన తొక్కిసలాట దుర్ఘటన తర్వాత కొన్ని నెలలు సుదీర్ఘ విరామం తీసుకున్న టీవీకే పార్టీ అధినేత, సినీనటుడు విజయ్.. తన రాజకీయ ప్రచారాన్ని తిరిగి ప్రారంభించారు. నేడు(ఆదివారం, నవంబర్ 23 వ తేదీ) కాంచీపురం జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇండోర్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దానికోసం కాంచీపురంలోని ఓ ప్రైవేటు కాలేజీ ప్రాంగణంలో సదస్సు ఏర్పాటు చేశారు. కేవలం 2000 మందికి మాత్రమే %ు=% కోడ్ పాస్‌లతో కూడిన అనుమతి ఇచ్చారు. అనుమతి లేని వారికి ప్రవేశం లేకుండా పకడ్బందీ ప్లానింగ్ చేశారు. ప్రచార పునఃప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార డీఎంకే, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సమావేశంలో మాట్లాడిన విజయ్.. అధికార డీఎంకే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. డీఎంకే ర్యాడికల్స్‌కు అడ్డాగా మారిపోయిందని ఆరోపించారు. ఆ పార్టీ ప్రజలను విడదీసే రాజకీయాలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వారసత్వ రాజకీయాలతో పాటు దోపిడీ భావజాలం డీఎంకే స్వభావమని ఆయన మండిపడ్డారు. టీవీకే పార్టీ సమానత్వం కోసం స్పష్టమైన విధానాలను ముందుకు తీసుకొస్తోందని విజయ్ స్పష్టం చేశారు. ఇటీవల ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పారదర్శకంగా లేదని, ఆ ప్రక్రియ ప్రజలకు నష్టం కలిగించే అవకాశం ఉందని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేసినట్టు తెలిపారు. తమిళనాడులో అధికార డీఎంకేతో పాటు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవట్లేదని విజయ్ విమర్శించారు. రెండు పార్టీల విధానాలు ప్రజలకు అనుకూలంగా లేవని అన్నారు. విజయ్ ఒకేసారి డీఎంకే, బీజేపీలపై దాడి చేయడంతో తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. టీవీకే పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందో, ఎలాంటి వ్యూహాలతో ముందుకు సాగుతుందో అన్న విషయంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# ‘సీఎం రేవంత్ నా గొంతు కోశారు’

నల్లగొండ: నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి ఎంపిక తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న గుమ్మల మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై విమర్శలు గుప్పించారు. ‘రేవంత్ రెడ్డి నా గొంతు కోశారు. ప్రతిసారి డీసీసీ పదవి అడిగినా మొండిచెయ్యి చూపించారు. పార్టీకి నష్టం చేసే వాళ్లను వెంట తిప్పుకోవడం మేము అసలు సహించము. కాంగ్రెస్‌లో తిడితేనే పదవులు వస్తున్నాయి. తన కులం, సీనియారిటీ, సేవలను పక్కన పెట్టి తనను పరిగణనలోకి తీసుకోలేదని మోహన్ రెడ్డి ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి అనుచరుడిని కాబట్టి నాకు అడ్డుపడ్డారు. నా సీనియారిటీ, నా సర్వీస్ ఏం పనికిరాలేదా? ఎవరిని నొప్పించకుండా రాజకీయాలు చేస్తే పక్కన పెట్టారు. డీసీసీ నియామకంలో అధిష్టానం కుల ఆధారిత నిర్ణయాలు తీసుకుందనే ఆరోపణలు కూడా మోహన్ రెడ్డి చేశారు. తన తర్వాత వచ్చిన 20 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చారని, వలస వచ్చిన నాయకులకే కాంగ్రెస్‌లో పెద్దపీట వేస్తున్నారు. అంతేకాక తనకు ఆర్టీసీ ఛైర్మన్ పదవి ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి తలుచుకుంటే 24 గంటల్లో నాకు ఆర్టీసీ ఛైర్మన్ పదవి వస్తుంది. రేవంత్ వెంట తిరిగితే నాకు ఎమ్మెల్యే, ఎంపీ పదవులు వచ్చేవి. నేను ఎవరిని బ్లాక్



మెయిల్ చేయలేదు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తాను సపోర్ట్ చేయలేదని, అప్పటికే తనపై అనవసర అపోహలు సృష్టించారని’ ధ్వజమెత్తారు. తాజా గుమ్మల మోహన్‌రెడ్డి కామెంట్స్‌తో డీసీసీ పదవి చుట్టూ వచ్చిన ఈ ఆరోపణలు జిల్లా కాంగ్రెస్‌లో అసమ్మతి, వర్గపోరు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్న సిటీ బస్సులు

**సీట్లు లభించక వయోధికులు, పురుషుల అవస్థలు**
**ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో తీవ్ర ఇబ్బందులు**
**సిటీ బస్సుల్లో రోజుకు 26 లక్షల మంది ప్రయాణం**
**వీరిలో 18.5 లక్షల మందికిపైగా మహిళలే**
**కేవలం 7.5 లక్షల మంది మాత్రమే పురుషులు**



హైదరాబాద్: సిటీ బస్సెక్కేందుకు సీనియర్ సిటిజన్‌లు వణుకుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళా ప్రయాణికుల రద్దీ కారణంగా మగవాళ్లకు సీట్లు లభించడం లేదు. దీంతో వయోధికులైన ప్రయాణికులు, దివ్యాంగులు బస్సులో నిల్చునే ప్రయాణం చేయాల్సి వస్తోంది. సీట్ల కొరత కారణంగా ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. సీనియర్‌ల కోసం కేటాయించిన సీట్లలో మహిళలు కూర్చోవడంతో వారిని ఆ సీటు ఖాళీ చేయాలని చెప్పేందుకు కండక్టర్లు సైతం సాహసించలేకపోతున్నారు. దీంతో సీనియర్‌లు నిస్సహాయ స్థితిలో నిల్చుని ప్రయాణం చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చేటప్పుడు సందర్భాల్లో చాలా ఇబ్బందిగా ఉందని వయోధికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రయాస ప్రయాణం..

‘శామీర్‌పేట్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చినప్పుడల్లా స్టాండింగ్ జర్నీ తప్పడం లేదు. ఒకవైపు మోకాళ్ల నొప్పులు, మరోవైపు నిలబడి ప్రయాణం చేయడం చాలా కష్టంగా ఉంది’ అని శామీర్‌పేట్‌కు చెందిన సత్తిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాము మహిళల ఉచిత ప్రయాణానికి ఏ మాత్రం వ్యతిరేకం కా దని, కనీసం పెద్దవాళ్లను గౌరవించే సంప్రదాయం కొనసాగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. సీనియర్ సిటీజన్‌లకే కాకుండా లాంగ్ జర్నీ రూట్‌లలో మగవారికీ స్టాండింగ్ కష్టంగానే మారింది.

### డిమాండ్ మేర బస్సులు లేక..

ఇబ్రహీంపట్నం సికింద్రాబాద్, లింగంపల్లి- సికింద్రాబాద్, కోఠి పటాన్‌చెరు, ఉప్పల్-కొండాపూర్, ఉప్పల్-మెహిదీపట్నం, ఘట్కేసర్- సికింద్రాబాద్, శామీర్‌పేట్-సికింద్రాబాద్, హయత్‌నగర్-కోఠి తదితర మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువ. ఉద్యోగ, ఉపాధి అవసరాల కోసం నగర శివార్ల నుంచి మహిళా ప్రయాణికులు భారీ ఎత్తున రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకురద్దీ రూట్లలో బస్సులన్నీ మహిళా ప్రయాణికులతో నిండిపోతున్నాయి. అదే బస్సుల్లో ప్రయాణం చేయడం పురుషులకు నరకప్రాయంగా మారింది. ప్రయాణికుల డిమాండ్ మేరకు బస్సులు అందుబాటులో లేకపోవడం కూడా ప్రధాన కారణం.

### బస్సుల్లో 60 శాతం ఓపెన్..

సిటీబస్సుల సీట్ల కేటాయింపులో ఆర్టీసీ రిజర్వేషన్‌లను పాటిస్తోంది. సాధారణంగా అన్ని బస్సుల్లో మహిళలకు 40 శాతం సీట్లను కేటాయించారు. ఆ సీట్లలో వారు మాత్రమే కూర్చోవాలి. మిగతా 60 శాతం సీట్లు అందరికీ వర్తిస్తాయి. పురుషులతో పాటు మహిళలు కూడా ఈ ఓపెన్ కేటగిరీ సీట్లను వినియోగించుకోవచ్చు. మరోవైపు ఈ 60 శాతంలోనే సీనియర్ సిటిజన్‌లకు, దివ్యాంగులకు రెండు సీట్లను కేటాయించారు. మహాలక్ష్మి పథకానికి ముందు ఈ సీట్ల కేటాయింపుతో పురుషులకు ఎక్కువ సంఖ్యలో సీట్లు లభించేవి. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం కొనసాగించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిన తర్వాతే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడం, వివిధ రూట్లలో ప్రయాణికుల రద్దీ, డిమాండ్ మేరకు బస్సులు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో సీట్ల కొరత పెద్ద సవాల్‌గా మారింది. రద్దీ వేళల్లో ఓపెన్ కేటగిరీలోని 60 శాతం సీట్లలో కనీసం సగానికి పైగా మహిళలే వినియోగించుకోవడం గమనార్హం.

### పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం

గ్రేటర్‌లో 25 డిపోల నుంచి ప్రతి రోజు సుమారు 2,850 బస్సులు నడుస్తున్నాయి. రెండేళ్ల క్రితం మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి వీరి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రతి రోజు మొత్తం 26 లక్షల మంది సిటీ ఆర్టీసీ బస్సులో పయనిస్తుండగా.. వీరిలో 18.5 లక్షల మంది మహిళలు, 7.5 లక్షల మంది పురుషులు ఉన్నారు.

# కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో రేపు బీఆర్‌ఎస్ బీసీ ముఖ్య నేతల సమావేశం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల ఒత్తిడి తర్వాత డెడికేటెడ్ కమిషన్‌ను వేశారని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్‌తో కలిసి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇంకా ప్రజలకు అందుబాటులో ఉంచలేదని పేర్కొన్నారు. ఇంతలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హడావుడిగా జీవో ఇచ్చారని చెప్పారు. ఆ జీవో చెల్లదని బీఆర్ఎస్ నాయకులు చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. తీరా చూస్తే ఆ జీవోను హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఇప్పుడు పంచాయతీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఇచ్చిన జీవో నిలబడుతుందా అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో రేపు బీఆర్ఎస్ బీసీ ముఖ్య నేతల సమావేశం కానున్నారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలకు ఒప్పుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ గుర్తులు లేకుండా సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని.. అలాంటి ఈ ఎన్నికల్లో పార్టీపరంగా రిజర్వేషన్లు ఇస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ




మేధావులు, ప్రజాసంఘాలతో కలిసి జిల్లాల్లో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. 75 ఏండ్ల తర్వాత కూడా బీసీలు ఇంకా భిక్షమెత్తుకోవాలా అని నిలదీశారు. నూటికి 50 శాతానికి పైగా జనం ఉన్న బీసీలు ఉద్యమం చేస్తారని వెల్లడించారు. బీసీల భవిష్యత్ కార్యాచరణను రేపు ప్రకటిస్తామని తెలిపారు.

## తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా

తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఏకంగా రాష్ట్ర మంత్రులనే లక్ష్యంగా చేసుకుని వారి వాట్సాప్ మీడియా గ్రూపులను హ్యాక్ చేశారు. ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కేవైసీ అప్‌డేట్ పేరుతో సాగుతున్న ఈ మోసం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.

### మోసం ఎలా జరుగుతోంది?

హ్యాకర్లు అత్యంత పకడ్బందీగా ఈ దాడికి పాల్పడ్డారు. ముందుగా మంత్రులు, వారి మీడియా సిబ్బంది ఉన్న వాట్సాప్ గ్రూపుల్లోకి వివిధ మార్గాల్లో చొరబడ్డారు. ఆ తర్వాత గ్రూప్ పేరు, డీపీ (డిస్‌ప్లే పిక్చర్)లను ఎస్బీఐ బ్యాంకు అధికారిక లోగో, పేరుతో మార్చేశారు. దీంతో గ్రూపులోని సభ్యులు దాన్ని నిజమైన సందేశంగా భ్రమపడేలా చేశారు. అనంతరం, “మీ ఎస్బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ అప్‌డేట్ కాలేదు. ఈ-కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయకపోతే ఈ రాత్రికి మీ ఖాతా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది” అంటూ గ్రూపులో నకిలీ సందేశాలు పంపించారు.


ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడానికి అంటూ ఓ ఏపీకే ఫైల్ లింక్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఏపీకే ఫైల్ అత్యంత ప్రమాదకరమైన మాల్‌వేర్ అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఈ లింక్‌ను క్లిక్ చేసి, ఆ ఫైల్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు మొత్తం హ్యాకర్ల చేతికి చిక్కుతాయి. తద్వారా బ్యాంకు ఖాతాలను పూర్తిగా ఖాళీ చేసే ప్రమాదం పొంచి ఉంది.

### పోలీసుల హెచ్చరికలు

ఈ ఘటనపై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు జారీ చేశారు. ఎస్బీఐ లేదా మరే ఇతర బ్యాంకు పేరుతో వచ్చే ఏపీకే ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని స్పష్టం చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేసి ఉంటే, ఆందోళనతో తమ బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేయకుండా, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా 15531కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇటీవల కాలంలో ‘డిజిటల్ అరెస్ట్’, ఆధార్/పాన్ అప్‌డేట్ వంటి పేర్లతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. మంత్రులు, వారి సిబ్బంది తమ వాట్సాప్ గ్రూపులు, ఖాతాలను పునరుద్ధరించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సమ్మిట్

-మొదటిపేజీ తరువాయి



రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. కందుకూరు మండలం బేగర్కంచలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ స్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలిం చారు. అధికారులు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనబోతున్న ఈ సమ్మిట్, తెలంగాణ అభివృద్ధికి కీలక వేదికగా మారనున్నదని రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు.

### ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా

రోడ్ల నిర్మాణం, బహిరంగ వసతులు, పరిశ్రమల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇన్?ఫ్రాస్ట్రక్చర్ ప్రగతి లాంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారుల నుండి నివేదికలను స్వీకరించి వివరణాత్మకంగా వివరాలు తెలుసుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న ఈ భారీ కార్యక్రమం రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను మరింతగా పెంచుతుందని, ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు.

### పాస్‌లు లేకపోతే నో ఎంట్రీ

సమ్మిట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుందని, పాస్‌లు లేకుండా సమ్మిట్‌కు ఎవరూ ఎంట్రీ కావడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదన్నారు. అధికారులకు శాఖల వారీగా ఎంట్రీ ఉంటుందన్నారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు తానే స్వయంగా పరిశీలిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్లోబల్ సమ్మిట్?కు పోలీస్?లు కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, సమ్మిట్?కు వచ్చే వారి వాహనాల పార్కింగ్?కు ఇబ్బంది రావొద్దని స్పష్టం చేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమ్మిట్?కు హాజరయ్యే మీడియాకు తగిన ఏర్పాట్లు చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

### అసలేంటీ ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’

‘ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో’ భాగంగా వచ్చే నెల (డిసెంబర్) 8, 9 తేదీల్లో హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్?ను నిర్వహించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్వహించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఇక్కడ ప్రభుత్వ స్టాళ్లు, పలు ప్రైవేటు కంపెనీల స్టాళ్లు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. 2035 నాటికి తెలంగాణ రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్? ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి అభిప్రాయాలు, సూచనలు, సలహాలను స్వీకరిస్తారు. డిసెంబర్ 8వ తేదీన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో సమావేశాలు, చర్చలు ఉంటాయి. 9వ తేదీన తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రాన్ని విడుదల చేయనున్నారు.

## రిజర్వేషన్ల లెక్కలు తేలేనా..?

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నిర్ణయించుకుంది.

ఇక లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ ఇచ్చింది. కానీ హైకోర్టు కొట్టివేయడంతో లోకల్ బాడీ ఎన్నికలకు బ్రేక్ పడింది. నామినేషన్ల ప్రక్రియ స్టార్ట్ అయినప్పటికీ కోర్టు తీర్పుతో రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తర్వాత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు 3 వేల కోట్లు వృధా కాకుండా పోవాలంటే లోకల్ బాడీ ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఉందని గత మంత్రివర్గంలో స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వం గతంలో ఇచ్చిన రిజర్వేషన్లను సరి చేయాలని డెడికేటెడ్ కమిషన్‌కు సూచించింది. డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన ఆ రిపోర్టుపై కేబినెట్ పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది.

ఇక మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాలు త్వరలోనే ఖరారు కానున్నాయి. ఈ నెల 25 వ తేదీన జరగనున్న క్యాబినెట్ మీటింగ్ నాటికి పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫార్మాలిటీస్‌ను ప్రభుత్వం పూర్తి చేయనుంది. ఆ తర్వాత కేబినెట్ మీటింగ్ ముగిసిన తర్వాత ఈ నెల 26 లేదా 27న గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే విధంగా కసరత్తు జరుగుతోంది. డిసెంబర్ మొదటి వారం నుంచి రెండవ వారం లోపల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కారణంగా ఊపు మీదున్న కాంగ్రెస్.. సర్పంచ్ ఎన్నికల్లో అదే జోరును కొనసాగిస్తుందా ? రిజర్వేషన్ల అంశంపై విపక్షాల నుంచి విమర్శలు, అభ్యంతరాలను ఫలితాల ద్వారా అధిగమిస్తుందా ? అన్నది ఆసక్తికరంగా మారింది.

# మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వమిది ఎమ్మెల్యే




మహిళల ఆత్మగౌరవమే,తమకు ప్రధానం..

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

**రామాయంపేట,నవంబర్23(సూర్యరేఖ)** మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా పాపన్నపేట,మెదక్ మండలం పాతూరు,రామాయంపేట పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూమాట్లాడుతూ...మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని,మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు.మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రధానమని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ముందుకు



పోతున్నామన్నారు. గ్రామ మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తుందని వెల్లడించారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు.రైస్ మిల్లులు సోలార్ ప్లాంట్లు క్యాంటీన్లు పెట్రోల్ బంకుల ఏర్పాటు బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని వివరించారు. రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌకధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని,ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పరిశ్రమ వ్యర్థాల పారబోత

కొర్టెవా అగ్రిసెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వాకం..

సమాచారం నాకు తెలియదు..

పంచాయతీ కార్యదర్శి రాణి ఏం రాసుకుంటారో రాసుకోండి..

ట్రాక్టర్ డ్రైవర్ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలువురు గ్రామ ప్రజలు







**మాసాయిపేట,నవంబర్23(సూర్యరేఖ)** మాసాయిపేట గ్రామంలోని సర్వేనంబర్ 455, 476, 477,488లో ఉన్న కొర్టెవా అగ్రిసెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వ్యర్థాలను గ్రామంలో డంపింగ్ యార్డు పక్కనున్న కాలువలో టీఎస్ 35టి 2889 అనే నంబర్ గల ట్రాక్టర్ లో తీసుకువచ్చి పారవేస్తూ రోజు రోజుకు భరితెగింపు చర్యలకు పాల్పడుతుంది.కొర్టెవా అగ్రిసెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో తయారవుతున్న వ్యర్థ వస్తువులను పరిశ్రమలో నుంచి నేరుగా కాలువలో పారవేస్తున్నారు.దీంతో పరిశ్రమలోని కాలుష్య వ్యర్థ పదార్థాలను కాలువలో పారబోయడం పట్ల పలువురు గ్రామస్తులు,రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వ్యర్థ పదార్థాలను బయటికి వదులడంతో స్థానిక ప్రజల అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నారు. ఇలా బరితెగింపు చర్యలకు పాల్పడుతున్న పరిశ్రమ యాజమాన్యంపై సంబంధిత రెవెన్యూ పొల్యూషన్ శాఖల అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**-సమాచారం నాకు తెలియదు..**

**పంచాయతీ కార్యదర్శి రాణి**

కొర్టెవా అగ్రిసెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వ్యర్థాలను కాలువలో పారబోస్తున్నారు అనే విషయం నాకు తెలియదు.మా సిబ్బందిని పంపి వివరాలు సేకరించి పరిశ్రమపై తగిన చర్యలు తీసుకుంటాం..

**-ఏం రాసుకుంటారో రాసుకోండి..**



**ట్రాక్టర్ డ్రైవర్**

ఈ చెత్తను కాలువలో పడేయమని మా కంపెనీ సార్ చెప్పిండు నేను పడేసిన..సార్ కి ఫోన్ చేస్తే ఏం రాసుకుంటారో రాసుకోండని మా సార్ చెప్తున్నాడు.

# కేంద్ర ప్రభుత్వానిదే పైచేయి

రాష్ట్ర ప్రభుత్వాలకూ, గవర్నర్లకూ తలెత్తే వివాదాల విషయంలో చివరకు కేంద్ర ప్రభుత్వానిదే పైచేయి అయింది. శాసనసభలు ఆమోదించాక రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లుల్ని నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుకోవటాన్ని తప్పుబడుతూ మొన్న ఏప్రిల్‌లో తమ ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పును గురువారం సర్వోన్నత న్యాయస్థానపు రాజ్యాంగ ధర్మాసనం తప్పుబట్టింది. రాష్ట్రపతికీ, గవర్నర్లకూ గడువు విధించటం చెల్లదని అభిప్రాయపడింది. ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును నేరుగా ప్రస్తావించకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 14 ప్రశ్నల రూపంలో సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయాన్ని కోరిన మీదట రాజ్యాంగ ధర్మాసనం తన ఉద్దేశాన్ని తెలియజేసింది. రాజ్యాంగ విధులు నిర్వర్తించే సందర్భంగా ఆచరణలో తలెత్తే సమస్యల విషయంలో ఏ పక్షానికీ గెలుపోట ములుండవు.మూడు వ్యవస్థల్లో ఏ ఒక్కటి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన ఆచరణ కనబరచకపోయినా అంతిమంగా నష్టపోయేది ప్రజలే. అలా చూస్తే రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం కొంత నిరాశ కలిగిస్తుంది. గవర్నర్లకూ, ప్రభుత్వాలకూ తలెత్తే వివాదాలు జటిలమైనవి. ఎన్నికల సమయంలో పలు వాగ్దానాలు చేసి అధికారంలో కొచ్చిన పక్షం తన వాగ్దానాలు నెరవేర్చటం కోసం లేదా ప్రజల ప్రయోజనాల కోసం బిల్లులు తెస్తాయి. చట్టసభల్లో అవి ఆమోదం పొందు తాయి. తీరా గవర్నర్ల దగ్గర నెలల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. మరి ప్రజలిచ్చిన రాజకీయాధికారం ఏమై పోవాలి? కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ లేదా కూటమి పాలిస్తుంటే ఇలాంటి సమస్య తలెత్తదు. భిన్నమైన పరిస్థితులున్నప్పుడే ఇబ్బందులేర్పడుతున్నాయి. కేంద్రంలో యూపీఏ ఉన్నా, ఎన్డీయే ఉన్నా ఇదే ధోరణి. రాజ్యాంగ ధర్మాసనం కూడా ఈ సంగతిని గమనించింది. బిల్లుల్ని పరిశీలించటంలో రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే వ్యవధికి ఒక స్థాయి 'స్థితిస్థాపకత' ఉంటుందని అంగీకరిస్తూనే దీర్ఘకాలం బిల్లును పెండింగ్‌లో పెట్టడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పడం కొంతవరకూ రాష్ట్రాలకు ఊరట. రాష్ట్రపతి సంధించిన ప్రశ్నలపై అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాం తప్ప ద్విసభ్య ధర్మాసనం లోగడ వెలువరించిన తీర్పుతో దీనికి సంబంధం లేదని రాజ్యాంగ ధర్మాసనం చెప్పడం గమనార్హం. గవర్నర్లు ఏళ్ల తరబడి బిల్లుల్ని పెండింగ్‌లో పెట్టి ప్రజల ద్వారా ఎన్నికైన చట్టసభల్ని నిరర్థకంగా మార్చడం సరికాదని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్లకు హితవు చెప్పింది. కానీ మారిందేమీ లేదు. అందుకే కావొచ్చు... ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగంలోని 142వ అధికరణం కింద తనకు దఖలు పడిన అధికారాలను వినియోగించుకుంటూ బిల్లు ఆమోదానికి గవర్నర్లకూ, రాష్ట్రపతికీ మూడు నెలల గడువు విధించి, ఆ తర్వాత ఆమోదం పొందినట్టే భావించాలన్నది.

## సంపాదకీయం

# మోడీని ప్రత్యర్థులు గెలిపిస్తున్నారు !

2019 ఎన్నికల తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాట ఇది. కేజ్రీవాల్ మోడీ అభిమని కాదు. కానీ ఎన్నికల ఫలితాలను చూసి ఆయనకు అలా చెప్పాలని అనిపించింది. ఇప్పటికి ఆరేళ్లు గడిచాయి. ఎన్నో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికలూ జరిగాయి. కానీ అరవింద్ కేజ్రీవాల్ చెప్పింది మాత్రం తప్పు కాలేదు. ఇప్పటికీ మోదీని ఎవరూ ఓడించలేకపోతున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి బీజేపీ, నితీష్ కూటమి గెలుస్తుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే అక్కడ 20 ఏళ్లులో మధ్యలో కొద్ది రోజులు తప్ప అంతా నితీష్ కుమారే సీఎంగా ఉన్నారు. అంతకు ముందు ఎప్పుడో ఏడేళ్ల పాటు సీఎంగా చేసిన లాలూ ప్రసాద్ యాదవ్ జంగిల్ రాజ్ ను గుర్తు చేసి.. ఆయనను ఇరవై ఏళ్లుగా ఓడిస్తున్నారు. కానీ ఇరవై ఏళ్ల పాటు బీహార్ .. దేశంతో పాటు ముందుకు పోలేదని అక్కడి ప్రజలు వలస బాటలో ఉండి.. ఇతర రాష్ట్రాల్లో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని మాత్రం గుర్తించడం లేదు. ఇరవై ఏళ్లలో చాలా రాష్ట్రాలు ముందుకెళ్లాయి. కానీ బీహార్ ప్రజలు మాత్రం ఆయా రాష్ట్రాల్లో కూలీ పనులు చేసుకోవడానికే ఉయోగపడుతున్నారు. ఎందుకు బీహార్ మారడం లేదని ప్రజలు ప్రశ్నిస్తారని ..నితీష్ కుమార్ ను తరిమేస్తారని అనుకున్నారు. కానీ జరిగింది వేరు. తిరుగులేని మెజార్టీతో బీజేపీ, జేడీయూ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలను చూసి అందరూ మరోసారి మోడీ జయహో అంటున్నారు. ఆయనను ఓడించే లీడర్ లేడని.. ఆయనకే విసుగు వచ్చి రిటైర్మెంట్ తీసుకుంటేనే ఇతరులకు అవకాశం వస్తుందని విశ్లేషిస్తున్నారు. జరుగుతున్న రాజకీయాలను.. వస్తున్న ఫలితాలను చూస్తే.. కేజ్రీవాల్ అభిప్రాయంతో విభేధించేవారు దాదాపుగా ఉండరు.నరేంద్రమోడీ ఎలా గెలుస్తున్నారు? ఇది చాలా మందికి అర్థం కాని విషయం. ఖచ్చితంగా ఓడిపోతారనుకున్న చోట్ల గెలుస్తున్నారు. గెలుస్తారని అనుకున్న చోట్ల ఇంకా బీభత్సంగా గెలుస్తున్నారు. అలాగని ఆయనకు గెలుపులే కాదు కొన్ని పరాజయాలూ ఉన్నాయి. అవి ఆయన ఇమేజ్ ను ఏ మాత్రం తగ్గించడం లేదు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతీయ జనతా పార్టీకి తిరుగులేకుండా పోయింది. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీ ఇప్పుడు అంతటా విస్తరించింది. బెంగాల్ లాంటిచోట్ల కూడా పాతుకుపోయిందంటే.. ఇక తెలంగాణ ఓ లెక్క లేదు. 2014 మే 26న నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అన్నీ తిరుగులేని విజయాలే వచ్చాయి. 2022 గుజరాత్‌లో 156 సీట్లతో 'ఎవర్-విన్నింగ్' రికార్డ్, 2024 మహారాష్ట్రలో 132 సీట్లతో 88% స్ట్రైక్ రేట్ మోడీ హయాంలో బీజేపీ అసెంబ్లీల్లో రికార్డుల సృష్టించింది. 2017లో జఖలో 312 సీట్లు సాధించింది. 2018లో ఓఖ, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో మెజారిటీలు. 2019లో కాంగ్రెస్‌ను దాటి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా మారింది. గుజరాత్‌లో 3 ముఖ్యమంత్రులు మారినా 156 సీట్లు వచ్చాయి. మరోసారి గుజరాత్ లో ఎన్నికలు జరిగినా బీజేపీనే గెలుస్తుంది. మరో పార్టీ గెలిచే అవకాశం లేదు. ఎందుకంటే అక్కడ ప్రత్యర్థి ఎదగడం లేదు. ఒక్క గుజరాత్ కాదు.. చాలా రాష్ట్రాల్లో బీజేపీని మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారు కానీ.. ప్రత్యామ్నయంగా ఉన్న పార్టీలకు అసలు చాన్స్ రావడం లేదు. అలాంటి రిస్క్ తీసుకోవాలని ప్రజలు అనుకోవడం లేదు. బీజేపీ, మోడీ ఇలా ఎందుకు గెలుస్తున్నారంటే.. దానికి ప్రధాన కారణం?మోదీకి ధీటైన నేత లేకపోవడం మాత్రమే కాదు?విపక్షాల్లో సరైన ఐక్యత లేకపోవడం కూడా. కేజ్రీవాల్ చెప్పినట్లుగా ఆయన వ్యతిరేకులు కూడా ఆయనను గెలిపించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. సాయం చేస్తూ ఉంటారు. కాకపోతే నేరుగా కాదు.. వారి చేతకాని తనం, అనైక్యత వల్ల. 2014లో బీజేపీ ఒంటరిగా 282 సీట్లు, 2019లో 303 సీట్లు, 2024లో కూటమితో 293 సీట్లు గెలుచుకోగలిగినప్పుడు కాంగ్రెస్-నేతృత్వంలోని యూపీఏ 2014లో 44 సీట్లకు, 2019లో 52 సీట్లకు పరిమితమైంది. 2024లో ఎఔఆఎం కూటమి 234 సీట్లు సాధించినా, ఒక్క రాష్ట్రంలో కూడా బీజేపీని పూర్తిగా తుడిచిపెట్టలేకపోయింది. అసెంబ్లీ పరంగా కూడా అంతే. ఉత్తరప్రదేశ్‌లో 2017లో 312 సీట్లు, గుజరాత్‌లో 2022లో 156 సీట్లు, మహారాష్ట్రలో 2024లో 132 సీట్లు ఈ రికార్డులు సృష్టించినప్పుడు విపక్షాలు విడివిడిగా పోటీ చేశాయి. కలసి పోటీ చేసినా వారి మధ్య ఐక్యత లేదు. , ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ-కాంగ్రెస్ కూటమి 2022లో కూడా బీజేపీని ఆపలేకపోయింది. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రీజనల్ పార్టీలు బలంగా ఉన్నా, జాతీయ స్థాయిలో ఒకే నినాదం, ఒకే నాయకత్వం లేకపోవడం బీజేపీకి లాభించింది. అందుకే "బీజేపీ గెలవడం కంటే విపక్షాలు ఓడిపోతున్నాయి" అని ఎక్కువగా అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీ యంత్రాంగం, ఆర్‌ఎస్ఎస్ నెట్‌వర్క్, కార్పొరేట్ ఫండింగ్, మీడియా డామినెన్స్, ఏజెన్సీల వినియోగం ? ఇవన్నీ కూడా విపక్షాలను బలహీనపరుస్తున్నాయి. అలాగే విపక్షాలు తమ ఇంటర్నల్ గొడవలు, నాయకత్వ సంక్షోభం, స్థానిక-జాతీయ వ్యూహాల మధ్య అంతరం తొలగించుకోలేకపోవడంతో.. మోదీ పని సులువు అవుతోంది.విపక్షాల బలహీనత ఎక్కువే. కానీ మోదీ పాలనా విజయాలను తక్కువ చేయలేం. దేశానికి రాచపుండులా పట్టి పీడిస్తున్న సమస్యలకు ఆయన సులువుగా పరిష్కారం చూపించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లలో ఎవరూ తాకలేని, తాకితే రాజకీయంగా నష్టోతామని అధికారంలో ఉన్న పార్టీలు భయపడిన అతి సున్నితమైన సమస్యలను నరేంద్ర మోదీ ప్రభుత్వం ధైర్యంగా ఎదుర్కొని శాశ్వతంగా పరిష్కరించింది. ఈ నిర్ణయాలు కేవలం చట్టపరమైన మార్పులు మాత్రమే కాదు ? దేశ ఐక్యత, భావోద్వేగాలు, జాతీయ గర్వాన్ని తాకిన చారిత్రాత్మక విజయాలు. 2019 ఆగస్టు 5న పార్లమెంట్ రెండు సభల్లోనూ ఆర్టికల్ 370, 35ం రద్దు చేసి జమ్మూ-కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు. 1949లో "తాత్కాలిక నిబంధన"గా పెట్టిన ఈ ఆర్టికల్‌కు ఏడు దశాబ్దాల తర్వాత శాశ్వత ముగింపు పలికారు. ఫలితంగా కశ్మీర్ మారిపోయింది. 492 ఏళ్ల రామజన్మభూమి ? బాబ్రీ మసీదు వివాదానికి మోదీ హయాంలోపరిష్కారం లభించింది. దేశవ్యాప్తంగా ఒక్క గొడవ లేకుండా శాంతియుతంగా పరిష్కారం జరగడం చరిత్రలోనే అరుదైన ఘట్టం. ఆలయం కూడా నిర్మితమయింది. ఇప్పుడు అయోధ్య రోజుకు 2-3 లక్షల భక్తులతో నిండిపోతోంది ? హిందూ-ముస్లిం సామరస్యానికి చిహ్నంగా మారింది. ఈశాన్య రాష్ట్రాల్లో 2014 వరకు 30కి పైగా సాయుధ సంస్థలు యాక్టివ్‌గా ఉండేవి. మోదీ ప్రభుత్వం 11 ఏళ్లలో 12 పెద్ద శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది . దాదాపు 10,000 మంది మిలిటెంట్లు ఆయుధాలు వదిలిపెట్టారు. 1947 విభజన తర్వాత పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన హిందూ, సిక్ఖ్, జైన్, బౌద్ధ, పార్సీ శరణార్థులకు 2024 మార్చి 11 నుంచి సీఏఏ కింద పౌరసత్వం మంజూరు ప్రారంభమైంది. ఇప్పటివరకు 14,000 మందికి పౌరసత్వం ఇచ్చారు. దశాబ్దాలుగా శిబిరాల్లో బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తోంది. ఈ సమస్యలను ఎవరైనా పరిష్కరించచగలరని ఎవరూ ఊహించలేదు. కానీ మోదీ చేశారు. ఇవే కాదు.. అభివృద్ధి పరంగా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రంగా .. గత పదకొండేళ్లలో దేశంలో అనూహ్యమైన మార్పులువస్తున్నాయి. ఇది మోదీ పాలనా ఘనతే. మోడీ ప్రధాని అయితే ముస్లింలకు బ్రతుకు ఉండదని చాలా మంది అనుకున్నారు. కానీ అలాంటి అనుమానాలను మోడీ ఏటా పంచలు చేశారు. ముస్లింలపై దేశంలో ఎక్కడా వివక్ష లేదు. ప్రభుత్వ పరంగా వారిపై బాధ్యతలను ఎప్పుడూ విస్మరించలేదు. పాలనలో వెల్ఫేర్ పథకాలు, శిక్షణలు, ఆర్థిక సహాయాలు ముస్లింలకు రేషియో ప్రకారం అందుతున్నాయి. మైనారిటీలకు రూ. 22,000 కోట్లు 2014-2024 మధ్యలో కేటాయించారు. ముస్లింలకు రూ. 32 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఖఓంజలో 11.8 కోట్ల ఇళ్లలో మైనారిటీలకు ప్రాధాన్యత , అయుష్మాన్ భారత్‌లో ముస్లింలు లబ్ధిదారులు, ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ రద్దు వంటివి చేసి చూపించారు.. నరేంద్రమోడీ గెలుపుల గురించి.. "నరేంద్ర మోడీ ఒక వ్యక్తి కాదు? ఒక దృగ్విషయం. ఆయన్ని ఓడించాలంటే ముందు ఆ దృగ్విషయాన్ని అర్థం చేసుకోవాలి." అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఓ సందర్భంలో వ్యాఖ్యానించిన విషయం వీరు గుర్తు చేసుకోవచ్చు. ముందు నరేంద్రమోదీని ఓడించాలంటే.. ఆయన బలాలను గుర్తించాలి.

# మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వమిది





**ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరిట అమలు..**
**మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**
**మక్తల్ లో అట్టహాసంగా ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ..**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్23 (సూర్యరేఖ)** మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని మహిళాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని అందుకే రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరిటఅమలు చేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య,క్రీడలు,యువజన సర్వీసులశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారన్నారు.అందులో భాగంగానే మహిళలకు వడ్డీ లేని రుణాలు,స్కూల్ యునిఫాంల బాధ్యత ఉచిత బస్ ప్రయాణం,మహిళలకు పెట్రోల్ పంపులు,సోలార్ ప్లాంట్లు లాంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు.మక్తల్ పట్టణంలోని ఓఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి చీరలపంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తో కలిసి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి పది మంది చొప్పున మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతప్రభుత్వం తూకంవేసిన నాసిరకం చీరలనుపంపిణీచేస్తే తమ ప్రభుత్వం నాణ్యమైన నేత చీరలను పంపిణీ చేస్తోందన్నారు.ఆడబిడ్డలు చీరలుకడితే చీరకే అందంవచ్చేలా ఉంటుందన్నారు.గతంలో ఇచ్చినచీరలు పంట పొలాలకు కంచెలుగా మారాయనిమంత్రి ఎద్దేవా చేశారు.కానీ తమ ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నలు నేసిన రెండురకాల డిజైన్ గల చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీచేస్తోందని,మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రాధాన్యం అన్నారు.18సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు చీరను అందిస్తామన్నారు. చీరసారెతో గౌరవం పెరుగుతుందని,అది తమకు ఎంతో గౌరవం అని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అక్కా చెల్లి,తల్లికి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు.అదేవిధంగా నియోజకవర్గంలో కృష్ణా, మాగనూరు మండలాల మినహా మిగతా మండలాల్లో నీటి వనరులు లేవని నాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టులు తప్పవేరే ఏమీ లేవన్నారు.కానీ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి లేని ఊరు ఉండరాదని రూ.4500 కోట్లతో ఒట్టిపోయిన ఈ ప్రాంతంలో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల శ్రీకారం చుడుతున్నారని వచ్చే నెల1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపథకానికి భూమిపూజ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 28 రాష్ట్రాల్లో అమలు లేని సన్న బియ్యం మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు.గత ప్రభుత్వం వరి వేస్తే ఉరిఅంటే కానీ తమ ప్రభుత్వం వరి అంటే ఉరికాదు సిరి అని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు సన్నరకం వరికి క్వింటాకు అదనంగా 500 బోనస్ ఇస్తోందన్నారు.అప్పట్లో ఏదసరా,ఉగాది, దీపావళి,రంజాన్,బక్రీద్,క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నంతినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని ఆయన తెలిపారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం 7.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని,ఇప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయిన తమ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నేర వేరుస్తోందనిచెప్పారు.ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లకు 175 కోట్లు ఖర్చు అవుతోందని తెలిపారు.నియోజకవర్గానికి 70 కోట్లతో రోడ్లు వచ్చాయని,కోర్టు,డిగ్రీ కాలేజ్ వచ్చిందని,ఇప్పుడు రూ.200 కోట్లతో మక్తల్ లో పేదింటి పిల్లలు చదువుకునేందుకు యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి వచ్చే నెల1న సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేయడానికి వస్తున్నారని మంత్రి తెలిపారు. కాయలు,పండ్లు ఉన్న చెట్లకి రాళ్ళ దెబ్బలు ఉంటాయని,ఇచ్చినవి,వచ్చినవి,అడగరు కానీ ఒకరిద్దరికి రాకపోతే తప్పు పట్టడం సమంజసం కాదని అన్నారు.జిల్లాలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో మహిళలు బహిర్భూమికి వెళ్తున్న సందర్భాలు ఉన్నాయని,ఆపరిస్థితి పోవాలని,ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని,లేని వారు దరఖాస్తు చేసుకుంటే వారికి వెంటనే మరుగుదొడ్డి మంజూరు చేసే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పదో తరగతి విద్యార్థుల హాజరు,మార్కుల వివరాలను తెలిపేందుకు చదువుల పండగ పేరిట రూపొందించిన క్యూఆర్ కోడ్ తో తల్లిదండ్రులు తమ పిల్లల సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ. జిల్లాలోఈ రోజునుంచి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం అయిందని,నాలుగైదు రోజులలో జిల్లాలోని అన్నిగ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్నిఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,డిఆర్డిఓ మొగులప్ప, తహసిల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ అనిల్,డీపీఎం లు,ఏపీఎంలు,మక్తల్ కు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి,నవంబర్23 (సూర్యరేఖ)** సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలోని బస్సు అగ్నిప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనను మీరు సత్వరంగా మరియు నిర్ణయాత్మకంగా నిర్వహించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ధన్యవాదాలు తెలిపారు.ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు దుఃఖంఉన్న సమయంలో,మీస్పష్టమైన ఆదేశాలు బాధిత కుటుంబాలకు చాలా అవసరమైన సహాయాన్ని అందించాయి.మీ సూచనల మేరకు, ఆలస్యం లేకుండా ప్రత్యేక హెల్ప్ లైన్ కౌంటర్ ఏర్పాటు చేశారు. బంధువులకు సహాయం చేయడానికి హెల్ప్‌లైన్ నంబర్‌లు విడుదల చేయబడ్డాయి.బాధిత కుటుంబాలను వ్యక్తిగతంగా సందర్శించి ఆదుకునేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలు,ప్రభుత్వ అధికారుల బృందాన్ని నియమించారు.విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ప్రత్యేకంగా మాట్లాడి.సౌదీ అరేబియాలోని భారతీయ అధికారుల పూర్తి సహకారాన్ని అందేలా చేశారు.అదే రోజు,రాష్ట్ర మంత్రివర్గం ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.తెలంగాణ ప్రభుత్వం కుటుంబ సభ్యులను అధికారిక ప్రతినిధి బృందంతో పాటు అన్ని ఖర్చులను భరించి సౌదీఅరేబియాకు వెళ్లడానికి ఏర్పాటు చేశారు.మీరు సరైన సమయంలో స్పందించి జోక్యం తీసుకున్నందుకు ధన్యవాదాలు,మస్జిద్-ఎ-నబావిలో సలాత్ అల్-జనాజా తర్వాత మదీనాలోని జన్నతుల్ బాకీలో హైదరాబాద్ ఉమ్రా యాత్రికుల అంత్యక్రియలు గౌరవప్రదంగా నిర్వహించబడ్డాయి. బాధిత కుటుంబాల బాధను ఎవరు తీర్చలేనిది కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి సహాయ సహకారాలు అందించి వారికి అండగా ఉన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 13వ వార్డులో గౌసే ఆజాం దస్తగీర్ న్యాహస్ షరీఫ్ జల్సా..



**బెల్లంపల్లి,నవంబర్23 (సూర్యరేఖ)** బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13వ వార్డు,కాల్‌టెక్స్ ప్రాంతంలో గౌసే ఆజాం దస్తగీర్ న్యాహస్ షరీఫ్ జల్సా,అన్నదాన కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ టూటౌన్ సీఐ హాజరయ్యారు అతిథులు ముస్లిం భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మతసామరస్యం,శాంతి సౌహార్దాలు సమాజ అభ్యున్నతికి అవసరమని ముఖ్యఅతిథులు పేర్కొన్నారు.ముస్లిం సోదరులందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అల్లా దీవెనలు కోరుకున్నారు.కార్యక్రమంలో కాజా మొయినుద్దీన్ ఎంఏ సలీం అమీర్ షరీఫ్ ఇంతియాజ్ మోజీబ్ నిహాల్ అనీఫ్ ఉస్మాన్ షారుక్ జహీర్ జాఫర్ జావీద్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై జల్సా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు గడ్డం వినోద్,బండి ప్రభాకర్ నాయకత్వం మరింత బలపడాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎంపీఆర్



**ఉప్పల్,నవంబర్ 23 (సూర్యరేఖ)** రామంతాపూర్ సత్యనారాయణస్వామి ఆలయం రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీ శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలోలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడి పూజలో ఎంపీఆర్ పాల్గొన్నారు. రామంతాపూర్ మహేష్ అద్వర్యంలో నిర్వహించిన మహాపడి పూజకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్,వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,షాగా శ్రీధర్,అంబికా బుల్లెట్ అశోక్,అశోక్,శోభ,జంగయ్య,ముత్యాల జంగయ్య ముత్యాలబాబు రాజు లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్ నాగేశ్వరరావు, వెంకట్ రెడ్డి చింటూ మధుబాబు శ్రీధర్ ప్రసాద్ వివన్ వికే. ప్రసాద్ బాబురావు నాగరాజు యాదగిరి,సురేందర్ రెడ్డి,మీసాల రాములు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**కామారెడ్డి,నవంబర్23(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు.అదే విధంగా2029లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని మల్లికార్జున్ పటేల్ ని ఎమ్మెల్యే మదన్మోహన్ కోరారు.జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం,నూతన దిశ అందించాలని తన సంపూర్ణసహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

# కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలు



**ఖమ్మం,నవంబర్23(సూర్యరేఖ)** కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమక్షంలో శ్రీసత్య సాయిబాబా 100వ జయంతి సందర్భంగా కార్యాలయ సిబ్బంది తో కలిసి సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి చేసిన అభివృద్ధి,సేవా కార్యక్రమాలు,పేద ప్రజలకు హాస్పటల్ సౌకర్యాలు, రైతులకు సాగునీరు సదుపాయాలు ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలు సమాజానికి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైష్ణవి ఒలింపాడ్ స్కూల్లో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్: పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,నవంబర్ 23(సూర్యరేఖ)** ఫుడ్ ఫెస్టివల్ లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచిపోలేనిదని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రమేశ్వర్ రెడ్డి అన్నారు. కేవలం మార్కులు-ర్యాంకుల వెనుక పరిగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్న ఈ రోజుల్లో హబ్సిగూడ డివిజన్ గణేశ్ నగర్ లోని వైష్ణవి ఒలింపాడ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందని మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.స్కూల్ యాజమాన్యానికి, విద్యార్థులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ మహమ్మద్ కబీర్, హబ్సిగూడకార్పొరేటర్ చేతనహరీష్,తోఫిక్ రఫిక్ సందీప్,ఉపేందర్ రెడ్డి,నయీమ్,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ.జలీల్ పాషా




**ఉప్పల్,నవంబర్23(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే నల్లాల నవీన్ యాదవ్ ను ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జలీల్ పాషా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో మాట్లాడుతూ...తాము ప్రచారానికి వచ్చినప్పుడు మీరు ప్రజలతో మమేకమై ప్రజాసేవకు అంకితమైన విషయాన్ని ప్రజల నుంచి తెలుసుకుందామని తెలిపారు.ఈ సందర్భంగా తన గెలుపుకు కృషి చేసి ప్రచారాన్ని నిర్వహించిన జలీల్ పాషా బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు చెంచుల్ మల్లేష్ నదీమ్,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో దొంగతనాలు..!

విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో విజృంభిస్తున్న దొంగలు..

వాహనాల బ్యాటరీలను తొలగించడంపై స్థానిక ప్రజల్లో ఆందోళన..

చర్యలు తీసుకోవాలని విద్యుత్,పోలీసులకు వేడుకోలు..

నేటికీ స్పందన కరువు అంటూ స్థానికుల ఆవేదన..

చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాండుయాదవ్





**రాజేంద్రనగర్,నవంబర్23(సూర్యరేఖ)** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..ప్రజాప్రతినిధుల అలసత్వంతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అంధకారమవుతున్నాయి. అధికారులు నిరంతరం విద్యుత్ దీపాల నిర్వాహణ చేపట్టకపోవడం విద్యుత్ లేని ప్రాంతాలపై దృష్టి పెట్టకపోవడంతో చీకట్లు అలుముకుంటున్నాయి.రాత్రి అయ్యిందంటే చాలు సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చీకట్లను కమ్ముకుంటుండటంతో అసాంఘిక శక్తులు సైతం చెలరేగిపోతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు.. ఎక్కడ..ఎవరు..ఏం చేస్తారోననే భయానికి ప్రజలు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా విద్యుత్ అధికారులు మాత్రం సదరు కాలనీలపై దృష్టి పెట్టడం లేదని ఆరోపణ లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ప్రధానంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ బృందావన్ కాలనీల లో వీధిదీపాలు వెలుగడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. విద్యుత్ దీపాలు లేకపోవడంతో దొంగలు స్వైర విహారం చేస్తున్నారని తెలుస్తుంది. ఈ విషయంపై స్థానికంగా విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఎప్పటికప్పుడు విద్యుత్ దీపాల నిర్వాహణ బాధ్యతలను చేపడితే ఇలాంటి దొంగతనాలను నివారించవచ్చని ప్రజలు తెలుపుతున్నారు.కానీ అధికారులు మాత్రం స్పందించకపోవడం బాధకరమన్నారు.అధికారుల నిర్లక్ష్యం కాస్త దొంగలకు వరంలా మారింది. దీంతో ఎక్కడబడితే అక్కడ దొంగతనాలకు పాల్పడుతూ స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.సర్కిల్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామికవాడ సమీపంలో ఉండటంతో స్థానికంగా ఉండే కొంత మంది హస్తకళాకారులు వారి కళలను ఆయా చీకట్లు కమ్మిన కాలనీలపై ప్రదర్శిస్తున్నారు. ప్రధానంగా లారీలు,ద్విచక్ర వాహనాలు సంబంధించి బ్యాటరీలను ఎత్తుకెళ్తూ స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇదే విషయంపై స్థానికంగా మైలార్ దేవ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, సంబంధిత విద్యుత్ అధికారులకు విద్యుత్ దీపాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.ఈ విషయంపై ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఇటువైపు వచ్చి చూసిన దాఖలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీసీ కెమెరాలు లేక కూడా నిత్యం దొంగల బెడద పెరిగిందని ప్రజలు తెలుపుతున్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్,బృందావన్ కాలనీ,టాటానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదేని ప్రజలు వివరిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టి విద్యుత్ దీపాల ఏర్పాటు, నిర్వాహణ బాధ్యతలు చేపట్టి దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం బాధకరం - మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోదా పాండు యాదవ్**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో విద్యుత్ దీపాలు లేక దొంగతనాలు జరగడం బాధకరం.స్థానికంగా ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు.విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రధానంగా బాబుల్ రెడ్డినగర్,బృందావన్ కాలనీ టాటానగర్ కాలనీలు ప్రభావితమవుతున్నాయి. దొంగలు ఏకంగా వాహనాల బ్యాటరీలను తొలగించుకొనిపోవడం విషయం పోలీసులకు ఫిర్యాదులు చేసినా నేటికీ ఎవరిని పట్టుకోకపోవడం ఆవేదనను కలిగిస్తుందన్నారు. బ్యాటరీలను దొంగిలించడం ఏంటని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మేల్కొని విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా దొంగతనాల నివారణకు పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ధన్వాడ ఎస్సీ బాలురవసతి గృహంలో వనభోజన సందడి

**ధన్వాడ,నవంబర్23(సూర్యరేఖ)** ధన్వాడ షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులు స్థానిక భారతగట్టు వద్ద వనభోజనాన్ని నిర్వహించారు. సంక్షేమశాఖ ఆదేశాలతో తొలిసారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పండ్ల తోటలు కూరగాయల తోటలు,వివిధ రకాల పంటలు, సూక్ష్మసేద్యం,స్ప్రింక్లర్ విధానం,కోళ్ల పెంపకం వంటి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే భారతగట్టు చారిత్రక విశేషాలను స్థానిక రైతులు వివరించగా విద్యార్థులు ఆటలు పాటలతో వనభోజనాన్ని ఆనందంగా గడిపారు."ప్రభుత్వం మొదటిసారి ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది"అని విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసతి గృహసంక్షేమ అధికారి,సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ ఫేస్ - 2నూతన కాలనీ కమిటీ ఎన్నిక..



**ఉప్పల్,నవంబర్23(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ కాలనీ ఫేస్-2 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోయిలకొండ రాజేష్, ప్రధాన కార్యదర్శిగా చెరుకు నాగరాజ్ వైస్ ప్రెసిడెంట్ లుగా వేణుగౌడ్ శ్రీశైలంగౌడ్,శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా యు.శేఖర్ గౌడ్ జాయింట్ సెక్రటరీగా ఈ.కిరణ్,అసిస్టెంట్ సెక్రటరీగా బి.సురేష్ (చిన్న) ముఖ్య సలహాదారులుగా దూసరి శ్రీనివాస్ గౌడ్, కప్పర సురేష్ గౌడ్,బర్మ చంద్రశేఖర్,బాలరాజ్ గౌడ్ సలహాదారులుగా వాసు ఖమ్రుద్దీన్,చోకట్ రవీందర్,బర్మ అంజి,ఈ,గున్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన కోయిలకొండ రాజేష్ మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధి కోసం అందర్నీ కలుపుకుపోయి ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.తాము చేపట్టే కార్యక్రమాలకు అందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కరాటేకిక్స్ తో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు..




**హైదరాబాద్,నవంబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కుషాయిగూడ చర్లపల్లి,నాగారం ప్రాంతాలకు చెందిన ఛాంపియన్ షోటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు కరాటే కిక్సుతో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు.ఈ పోటీలు నిర్వహించిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ అత్యధికంగా మాష్ గేరి కిక్స్ 1200 మంది కరాటే విద్యార్థులతో 30నిమిషాల వ్యవధిలో (10,0 0000)కిక్స్ కొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారని చాంపియన్ షోటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మరియు డైరెక్టర్ కరాటే కోచ్ బుడిగే రవికుమార్ గౌడ్ తెలిపారు.కరాటే కిక్స్ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటుసాధించుకున్నా కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు టీషర్ట్,క్యాప్ మరియు ట్రోఫీలు విద్యార్థులకు అందజేశారు.

## హిందీ భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న డాక్టర్ అభశర్మను సన్మానించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ..



**రాజేంద్రనగర్,నవంబరు23(సూర్యరేఖ)** హింధీ బాషాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నందుకు అత్తాపూర్ కు చెందిన డాక్టర్ అభశర్మను దేవనగరి ఉథ్థాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా సన్మాణం చేశారు.ఖైరతాబాద్ లో గల దక్షిణభారత హింది ప్రచార సభకార్యాలయంలో ఈసన్మాణ కార్యక్రమం జరిగింది.దేవనగరి ఉథ్థాన్ పౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సునీల్ దూబే అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన51 పాఠశాలలు విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.హిందీలో100కు100శాతం మార్కులు సాదించిన విద్యార్థులను,హిందీ బాషాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అవార్డులతో సన్మానించారు.మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హిందీ బాషాభివృద్ధి కోసం పాటు పడుతున్న వారినందరిని అభినందించారు.కార్యక్రమంలో దక్షిన భారత హిందీ ప్రచార సభకు చెందిన డాక్టర్ రాడా క్రిష్టన్,బీజేపీ నాయకులు ఎస్.మల్లారెడ్డి,కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీప్రకాశన్ తదితరులు పాల్గొన్నారు.

**-తెలంగాణలో హిందీ ప్రచార కోఆర్డినేటర్ గా డాక్టర్ అభశర్మ..**

దేవనగరి ఉత్థాన్ పౌండేషన్ తరవున తెలంగాణ రాష్ట్ర హింది ప్రచార కోఆర్టినేటర్ గా అత్తాపూర్ కు చెందిన హిందీ పండిట్ డాక్టర్ అభశర్మను నియమించారు.పంజాబ్ కు చంద్ శర్మ,మహారాష్ట్ర కు ప్రదీప్ కళాస్కర్,కర్ణాటకకు డాక్టర్ ఎపిఎస్ ప్రవీణ్, ఆంధ్రప్రదేశ్ కు లక్ష్మీ,లను హింధీ కోఆర్డినేటర్లుగా నియమించారు.

# కార్మికుల మెడకు నాలుగు లేబర్ కోడ్ల కత్తి..!

## కార్పొరేట్లకు కొమ్ముకాసేలా ప్రభుత్వ నిర్ణయాలు..
## తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్రకార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్




**రాజేంద్రనగర్,నవంబర్23(సూర్యరేఖ)** కార్మికుల మెడకు నాలుగు లేబర్ కోడ్ ల కత్తిని వేలాడదీస్తున్నారని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో అరాంఘర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మని దహనం చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. భారతదేశంలోని గత పది సంవత్సరాలుగా ఏఐటీయూసీ,ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని106సంవత్సరాలుగా భారతదేశంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేసి.నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మరణ శాపంగా విధించడాన్నితీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దేశంలో 8 గంటల పని విధానం అమలవుతున్న సందర్భంలోనే ప్రైవేటు రంగంలో 12నుంచి14 గంటలు పని ప్రైవేటు రంగాలలో చేయించుకుంటున్న విషయం భారతదేశంలోని అందరికీ తెలిసినదేనన్నారు. కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పని భద్రత లేకుండా గుర్తింపు లేకుండా ఉన్న సందర్భంలో చట్టాలని తొలగించి లేబర్ కోడ్ల ద్వారా దేశంలోని12గంటలు పని చేయాలని చెప్పడం,దేశ ప్రధానమంత్రికి సిగ్గు చేటని అన్నారు.దేశంలోని మహిళలు ఉదయం విధులు నిర్వహించిన సందర్భంలోనే మహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్న ఈ పరిస్థితులలో మూడు పూటలు పనిచేయాలని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు.కార్మికులకు వారాంతపు సెలవులను రద్దు చేసి నెలకు 30రోజులు పని చేస్తేనే బోనస్ కు అరవులని చెప్పటం అంటే కార్మికుల సెలవులను కాల రాయడమే అని అన్నారు.ఈ కోడ్లు కార్మికుల వ్యతిరేక చర్య అని అన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం భారతదేశంలోని కార్మికులకు మేలు చేయాలని అనుకుంటే వారి వేతనాలు పెంచి పని భద్రత కల్పించి యూనియన్ పెట్టుకునే హక్కులను కల్పిస్తూ ఈపీఎఫ్,ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను కల్పించే పద్ధతిలో ఉండాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ.రాజు ఈ.సాయిలు నరేష్ రంజిత్ శ్రీను సంతోష్, శంకరమ్మ, పద్మమ్మ అనిత లక్ష్మి కమలమ్మ మంగమ్మ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో సత్యసాయిబాబాశత జయంతి



నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్, నవంబర్ 23(సూర్యరేఖ)** సత్యసాయిబాబా చూపిన సేవ,ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి హాలు నందు నిర్వహించిన శ్రీసత్యసాయిబాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.భగవాన్ సత్యసాయిబాబా వారి సేవలు నిరుపమానమని కొనియాడారు. పేదలకు సత్యసాయిసేవా ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు, విద్యాసంస్థలు నిర్వహణ అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. తమ బోధనలలో సర్వమతాల విశిష్టతను తెలుపుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. అనంతరం జిల్లా సత్యసాయిసేవా బృందం సభ్యులచే భజన గీతాలు ఆలపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.వై.యస్. ఓ.గంగాల రమేష్,సత్యసాయిబాబా సేవాసంస్థ మెదక్ జిల్లా అధ్యక్షులు సిరిగే ప్రభాకర్,సత్యసాయిసేవా బృందం సభ్యులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి..




**దామరాగిద్ద,నవంబర్23(సూర్యరేఖ)** బాపంపల్లిలో ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదుగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మాజీ ఏంపిటిసి శేఖర్,మాజీ సర్పంచ్ లక్ష్మినప్ప,బొడ్డు నర్సిములు,అంజప్ప,తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ..



**నిజాంపేట,నవంబర్23 (సూర్యరేఖ)** మండల సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు నార్లాపూర్ మాజీసర్పంచ్ రావిపల్లి అమరసేనారెడ్డికి ఇటీవల ఆపరేషన్ అయినందున ఆయనను పరామర్శించడానికి మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించడం జరిగింది.ఆయన ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు...

# మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వజ్రేష్ యాదవ్



శుభాకాంక్షలు తెలిపిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,నవంబర్23 (సూర్యరేఖ)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వజ్రేశ్ యాదవ్ ని ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వజ్రేష్ యాదవ్‌కి మాసంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం మల్లాపూర్ రామంతాపూర్ హబ్సిగూడ, చిలుకానగర్ అధ్యక్షులు రఫిక్,కాప్రా సాయి గౌడ్,బండారి శ్రీకాంత్ గౌడ్,రాజేష్ ముదిరాజ్,విజయ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,పేట మురళిముదిరాజ్ బాబురావు రాజన్న నయీం,షాగా శ్రీధర్ అజ్జీద్ గౌతమ్ మాలు నాయక్ కిషోర్ పాల్గొన్నారు.

# పరమేశ్వర్ రెడ్డిని కలిసిన శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు



**ఉప్పల్,నవంబర్23(సూర్యరేఖ)**రామంతపూర్ శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సందీప్ ను పరమేశ్వర్ రెడ్డి సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు,గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఖర్చు అంచనా వేయించడం జరిగిందని వివరించారు.డి.ఓ.పి.(డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్) ఆఫీసులో పెండింగ్ లో వున్న విషయం పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి సంబందిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు.సానుకూలంగా స్పందించి నాఆయనకు శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా మహిళాశక్తి పథకం చీరల పంపిణీ..




**కొల్చారం,నవంబర్23(సూర్యరేఖ)** ప్రజా పాలన సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా కొల్చారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమక్షంలో మహిళా సంఘాల సభ్యుల ద్వారా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులూరి మల్లేశంగౌడ్ మాట్లాడుతూ... మహిళలకు అందించే చీరలు చాలా ఉన్నాయని, వాళ్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు.కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్, రంగంపేట,కిష్టాపూర్,రాంపూర్ వివిధ గ్రామాలలో ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా వచ్చిన చీరలను పంపిణీ చేశారు.

## అయ్యప్ప సేవ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక..



**నిజాంపేట,నవంబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంజిత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి,కోశాధికారిగా యాదగౌడ్,ముఖ్య సలహాదారుగా పంజా విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా రెడ్డిశెట్టి రవీందర్,తో పాటు సంయుక్త కార్యదర్శులు కార్యనిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కంకణ బద్ధులమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి సత్యసాయి బాబాజయంతి వేడుకలు..



**నిజాంపేట,నవంబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం పుట్టపర్తి భగవాన్ సత్య సాయిబాబా99వ జయంతి వేడుకలను గ్రామాల పెద్దల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘననివాళులు అర్పించారు. పుట్టపర్తిలో సత్యసాయిబాబా ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి గుండె చికిత్స కొరకు ఎంతోమందికి ఉచిత ఆపరేషన్, లు చేయించిన ఆపద్బాంధవుడుగా నిలిచిన మానవ రూపంలో ఉన్న భగవంతుడు సత్యసాయిబాబా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,వీర ముల్లు అంజయ్య,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,నాయిని లక్ష్మణ్,బండారి ప్రశాంత్,రాము, పంపరి శివకుమార్,కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

## దేవర శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..





**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్23 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని నివాస కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులూ శ్రేణులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకుల మధ్యలో ఘనంగా జరిగాయి. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచి,నిబద్ధతతో సేవలు అందిస్తున్న మా ప్రియతమ నాయకులు శ్రీదేవర శ్రీనివాస్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ సేవాభావం అందరికీ ఆదర్శం అని కొనియాడారు.

# ఆడ పడచులకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ





**మందమర్రి,నవంబర్23(సూర్యరేఖ)** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన మహిళా సంక్షేమ పథకంలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఆదివారం మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ ఆడ పడచులకు చీరెలు పంపిణీ చేయగా,పొన్నారం గ్రామ పంచాయతీలో మండల కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగులు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

మంత్రి వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని,మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. అక్రమాలు చోటుచేసుకోకుండా లబ్ధిదారుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసేందుకు ఆధార్ ధృవీకరణ వ్యవస్థను ఉపయోగిస్తున్నామని 18 ఏళ్లు నిండి, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ గ్రామీణ,పట్టణ మహిళకు ఉచితంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు.ఈ చీరెల పంపిణీ కార్యక్రమంలో చిర్రకుంట గ్రామం నుండి ఐకేపీ సీసీ చారీ విఓఎలు పద్మ,సంధ్య పాల్గొనగా,అదేవిధంగా పొన్నారం గ్రామ పంచాయితీలో గ్రామ పంచాయితీ కార్యదర్శి హరీష్,కాంగ్రెస్ గ్రామ నాయకులు బొజ్జ రాములు,గోసిక వినయ్ కుమార్,సీఏ తిరుమల విఓ సుమలత,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, గ్రామపెద్దలు సంకె శ్రీనివాస్,వాల రవీందర్ రావు, బత్తుల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది





**అధికారులు అవినీతికి పాల్పడితే తాటతీస్తాం..**
**మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..**

**నిజాంపేట,నవంబర్23(సూర్యరేఖ)** మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం ఇందిరా మహిళాశక్తి గ్రూప్ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి ఇందిరా మహిళా శక్తిచీరలను మహిళా సోదరీమణులకు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు,500 సబ్సిడీ గ్యాస్, రైతు భరోసా,రైతు 2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేసి అభివృద్ధి పథంలో దూసుకెళుతుందన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడమే పని పెట్టుకున్నారని ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నుండి అధికారులు సక్రమంగా పనిచేస్తున్నారని,ఎవరైనా అవినీతికి పాల్పడితే తాటా తీస్తామన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్,ఏపీఎం అశోక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు కొమ్మాట బాబు,దేమే యాదగిరి సుప్రభాత రావు దేశెట్టిసిద్ధ రాములు,పంజా మహేందర్,లక్ష్మా గౌడ్,మెట్టు వెంకట్,లక్ష్మణ్ గౌడ్,నాగరాజు,అంజిరెడ్డి, ఆంజనేయులు శ్రీశైలం సీసీలు వెంకట రాజ్యం అమృత రవీందర్,బొమ్మేన మల్లేశం,బన్నీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్.

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్23 (సూర్యరేఖ)** ఎస్పీ.డాక్టర్ వినీత్ మార్గదర్శకత్వంలో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఎంతోప్రతి ష్టాత్మకంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తోంది.ఈ టోర్నమెంట్ లో జిల్లా పరిధిలోని12 పోలీస్ స్టేషన్ల నుండి 24 యువకుల జట్లు,అదనంగ పోలీస్,మీడియా రెవెన్యూశాఖల ప్రత్యేకటీంలు పాల్గొనడం జరుగుతుంది.ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో యువతలో క్రీడాస్ఫూర్తి,శారీరక సౌష్టవం,జట్టు భావన లీడర్షిప్ లక్షణాలు పెంపొందించడంతో పాటు పోలీసు,ప్రజల మధ్యసాన్ని హిత్యం మరింత బలపరచడం ఈ టోర్న మెంట్ ప్రధానలక్ష్యం అని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.సమాజ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవస రమని,యువత అధికంగా క్రీడల్లో పాల్గొంటే చెడు అలవాట్లనుండి దూరంగా ఉండగలరని ఆయన పేర్కొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే,కల్లూరు సబ్ కలెక్టర్





**ఖమ్మంజిల్లా,నవంబర్23(సూర్యరేఖ)** సత్తుపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో ఇందిరమ్మ మహిళాశక్తి చీరలు ఎమ్మార్ గార్డెన్లో నిర్వహించారు. సత్తుపల్లి వేంసూరు, పెనుబల్లి మండలంకు చెందిన డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి,పెనుబల్లి, వేంసూరు తాహసిల్దార్లు, ఎంపీడీవోలు,ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలారాణి,మాజీ కౌన్సిలర్స్3మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్తుపల్లి ప్రభుత్వ అన్ని శాఖ అధికారులు,సత్తుపల్లి మండలం,పెనుబల్లి మండలం వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చైర్మన్లు డైరెక్టర్లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మూడు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ మహిళలు డ్వాక్రా మహిళలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో వాల్మీకి అనాధాశ్రమంలో అనాధలకు స్వెటర్లు పంపిణీ..

**యాములి కొండారెడ్డి అరుణ భారతి దేవి దంపతులు.**



**శంకర్ పల్లి,నవంబర్23(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్నవాల్మీకి అనాధాశ్రమంలో ఉన్న అనాధలకు చలికాలంలో స్వెటర్లను పంపిణీ చేసిన కొండారెడ్డి భారతీదేవి దంపతులు తదనంతరం వారు మాట్లాడుతూ…అనాధ పిల్లలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం అని తెలిపారు.ఆనందం ఎక్కడో లేదు ఇలాంటి పేద పిల్లలకు సహాయం చేయడంలో ఎనలేని ఆనందం పొందుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు హనుమాన్ దేవాలయం అధ్యక్షుడు ఏనుగు సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కేకే ఓసిలో పిఓబి ప్లాంట్ ను ప్రారంభించిన సింగరేణి ఉన్నతాధికారులు..




**మందమర్రి,నవంబర్23(సూర్యరేఖ)** వేగవంతమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్న సింగరేణి అదే ఒరవడితో మందమర్రి ఏరియాలోని కేకేఓసిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిఓబి (ప్రాసెస్డ్ ఓ.బి)ప్లాంటులో ఆదివారం సింగరేణి ఉన్నతాధికారులు బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు. ఈ మేరకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణతో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ ప్రాజెక్ట్స్ కే వెంకటేశ్వర్లు,డైరెక్టర్ ఈ అండ్ ఎంఎం.తిరుమల రావు,జనరల్ మేనేజర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి. దేవేందర్,లు ఏరియాలోని కేకే ఓసిలో గల పి.ఓ.బి ప్లాంటును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…కేకే ఓసిలో పిఓబి (ప్రాసెస్డ్ ఓ.బి) ప్లాంటు ట్రయల్ రన్ పూర్తిచేసుకుని ఉత్పత్తి ప్రారంభమైనట్లు వారు తెలియజేశారు.ఈ పిఓబి ప్లాంట్ వలన భవిష్యత్తులో కాసిపేట 01, కాసిపేట 02 గనులలో సాండ్ స్టోవింగ్,డిపిల్లరింగ్ కి అంతరాయం కలగకుండా ఉంటుందని వారు అన్నారు.ఈ పిఓబి ప్లాంట్ నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా ఉత్పత్తి చేసి ఆదర్శంగా నిలవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిపిఏ రీజియన్ జిఎం సేఫ్టీ రఘు కుమార్,ఎస్ఓటు జిఎం జి.లలితేంద్ర ప్రసాద్ ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్,కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య,పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిజాంపేట మండలానికి సంబంధించి స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు..

STATEMEMT SHOWING THE RESERVATION FOR SARPANCHAS AND WARD MEMBERS FOR 2nd ORDINARY ELECTIONS TO GRAM PANCHAYATS -2025 IN NIZAMPET MANDAL, MEDAK DISTRICT.

| Name of the Mandal | Name of the Gram Panchayat | G.P. (Sarpanch) Reserved for | No.of Wards | Ward Reserved For | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | I | II | III | IV | V | VI | VII | VIII | IX | X | XI | XII |
| Nizampet | Jedcheruvu Than | ST(General)* | 6 | ST(G) | ST(W) | ST(G) | ST(W) | ST(W) | ST(G) | - | - | - | - | - | - |
| Nizampet | Khasimpur Thand | ST(General)* | 6 | ST(W) | ST(G) | ST(G) | ST(G) | ST(W) | ST(W) | - | - | - | - | - | - |
| Nizampet | Showkathpally | ST(Women) | 6 | ST(G) | ST(G) | ST(W) | UR(G) | UR(G) | UR(W) | - | - | - | - | - | - |
| Nizampet | Nagaram | SC(General) | 8 | ST(G) | UR(G) | UR(G) | UR(W) | ST(G) | ST(W) | ST(W) | UR(W) | - | - | - | - |
| Nizampet | Narlapur | SC(Women) | 10 | UR(G) | UR(W) | SC(G) | BC(W) | BC(G) | UR(G) | UR(G) | SC(W) | BC(G) | UR(W) | - | - |
| Nizampet | Chalmeda | BC(General) | 12 | UR(W) | BC(G) | BC(G) | BC(W) | BC(W) | UR(W) | BC(G) | UR(W) | UR(G) | UR(G) | SC(G) | UR(G) |
| Nizampet | Naskal | BC(Women) | 10 | SC(W) | UR(G) | UR(G) | SC(G) | UR(W) | BC(W) | UR(G) | UR(W) | BC(G) | BC(G) | - | - |
| Nizampet | Razakpally | BC(General) | 8 | BC(W) | BC(G) | UR(G) | BC(W) | UR(W) | UR(G) | UR(W) | BC(G) | - | - | - | - |
| Nizampet | Thippanagulla | BC(Women) | 8 | UR(G) | UR(W) | SC(G) | UR(W) | BC(G) | BC(W) | UR(G) | BC(G) | - | - | - | - |
| Nizampet | Bachurajpally | UR(Women) | 8 | SC(G) | ST(G) | UR(G) | UR(W) | SC(W) | UR(W) | BC(G) | UR(G) | - | - | - | - |
| Nizampet | Kalwakunta | UR(General) | 12 | UR(G) | UR(G) | UR(W) | BC(W) | SC(W) | UR(W) | UR(G) | SC(G) | BC(G) | BC(W) | BC(G) | UR(W) |
| Nizampet | Nandagokul | UR(General) | 8 | BC(W) | BC(G) | BC(G) | UR(W) | UR(G) | UR(G) | UR(W) | BC(W) | - | - | - | - |
| Nizampet | Nandigama | UR(Women) | 10 | BC(G) | BC(W) | SC(W) | UR(W) | SC(G) | UR(G) | UR(W) | UR(G) | UR(G) | SC(G) | - | - |
| Nizampet | Nizampet | UR(General) | 12 | SC(G) | BC(G) | UR(G) | UR(W) | UR(W) | BC(G) | BC(W) | UR(W) | UR(G) | UR(G) | BC(W) | SC(W) |
| Nizampet | Rampur | UR(General) | 8 | BC(W) | UR(W) | UR(G) | BC(G) | UR(G) | UR(W) | SC(G) | BC(G) | - | - | - | - |
| Nizampet | Venkatapur(K) | UR(Women) | 10 | UR(G) | BC(G) | SC(G) | UR(G) | BC(G) | BC(W) | ST(G) | UR(W) | UR(W) | UR(G) | - | - |
| | | Total | 142 | | | | | | | | | | | | |

**నిజాంపేట,నవంబర్23(సూర్యరేఖ)** మండలానికి సంబంధించి స్థానిక ఎన్నికల రిజర్వేషన్ జడ్చెరువుతాండ (ఎస్టీ)కాసింపూర్ (ఎస్టీ)జనరల్, షౌకత్ పల్లి (ఎస్టి ఉమెన్ నగరం (ఎస్సీ)ఉమెన్ నార్ల పూర్(ఎస్సీ),ఉమెన్ చల్మెడ (బిసి),ఉమెన్ నస్కల్ బిసి ఉమెన్,రజాక్ పల్లి(బీసీ) జనరల్, తిప్ప నగుళ్ల బిసి ఉమెన్ బచ్చురాజుపల్లి, కల్వకుంట నందగోకుల్ నందిగామ నిజాంపేట, రాంపూర్ గ్రామాలకు సంబంధించి(ఓసీ)జనరల్ కేటాయించడం జరిగింది.అలాగే వెంకటాపూర్ కె (ఓసి)ఉమెన్,గా కేటాయించారు. దీంతో గ్రామాలలో ఆశావాదులు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# డీసీసీ అధ్యక్షుడికి కాంగ్రెస్ నాయకుల చిరు సత్కారం

**మందమర్రి,నవంబర్23(సూర్యరేఖ)** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన పిన్నింటి రఘునాథరెడ్డిని మందమర్రి మండల కాంగ్రెస్ నాయకులు చిరు సత్కారం చేశారు.రామకృష్ణాపూర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ మాట్లాడుతూ…కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు దక్కిన నిజమైన గౌరవం అని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,పీసీసీ సభ్యుడిగా కొనసాగుతున్న ఆయనకు ఆల్ ఇండియా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ విడుదల చేసిన డీసీసీ అధ్యక్షుల జాబితాలో సమర్థ నాయకుడు పిన్నింటి రఘునాథరెడ్డి కి చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘ నాయకునిగా యువజన కాంగ్రెస్ నాయకునిగా అంచలంచెలుగా ఎదుగుతూ నేడు జిల్లా పార్టీ రథసారధిగా నియమితులు కావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సారంగపల్లి మాజీ సర్పంచ్ కమల మనోహర్రావు, నాయకులు ఓదెల సంపత్ రావు,దుర్గం సుధాకర్ లు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శిరీష చేతుల ముద్దుగా 200 మందికి కార్డుల పంపిణి






**కార్మికులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోండి..**

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్23(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని న్యూసాయి నగర్ ప్రముఖ సాంగ సేవకులు కోడూరి శ్రీధర్ సాగర్ సలహా మేరకు నూతనంగా శ్రీవెంకటేశ్వర లేబర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి నూతన కమిటీ వేయడం జరిగింది.శ్రీవెంకటేశ్వర లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శశి భూషణ్ ఉపాధ్యక్షుడుగా నర్సింహా ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్ నియమితులైనారు.ఈ సందర్బంగా గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలో గల ఎస్.బీ.ఐ కమిట హాల్ యందు శ్రీవెంకటేశ్వర లేబర్ అసోసియేషన్ నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శిరీష పాల్గొనే ప్రారంభించారు.ఈ సందర్బంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శిరీష చేతుల మీదుగా ప్రభుత్వం అందించే లేబర్ కార్డులను 200 మందికి అందజేయడం జరిగింది.అనంతరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శిరీష మాట్లాడుతూ...ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళా కార్మికులు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీవెంకటేశ్వర లేబర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులుగా దినేష్,వెంకటేశ్వర్ రావు,వాసు సురేందర్ రావు గోవింద్ దశరథ్ పి.నాయుడు లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ మహెూత్సవం






**నిజాంపేట,నవంబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం గురుస్వామి నాయిని వెంకటేశం బ్రదర్స్ స్వగృహంలో అయ్యప్ప మహా పడిపూజ మహెూత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్,యాద గౌడ్,ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వాముల భజన సంకీర్తనలతో గ్రామంలో కొత్త శోభ సంతరించుకుంది. ఈ పడిపూజ మహెూత్సవానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాతులయ్యారు.ఈ సందర్భంగా గురు స్వామి నవీన్ రెడ్డి మాట్లాడుతూ... పదిమంది తో మొదలైన అయ్యప్ప స్వామి మాలాధారణ నేడు 50 మంది స్వామి మాలధారణ వేసుకోవడం జరిగింది. అయ్యప్ప ఆలయం ఏర్పాటు కోసం స్థలం కేటాయించామని ఆ స్థలంలో కన్నెస్వామి తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, సహకారంతో సన్నిధానం ఏర్పాటు చేసుకుంటున్నా మని తెలిపారు.అతి త్వరలో గ్రామస్తుల సహకా రంతో ఆలయ నిర్మాణానికి కంకణ బద్ధులమవుతా మని తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు దేశెట్టి సిద్ధ రాములు, వి.బాలకృష్ణ రామచంద్రం, రమణ ప్రణయ్ గౌడ్ ధనంజయ నరేష్ గౌడ్ తిరుపతి రెడ్డి రాజిరెడ్డి, బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గోపి గౌడ్ మధుగౌడ్, నిజాంపేట నస్కల్ అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారు పేరుగ సత్యసాయిబాబా





**ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్23 (సూర్యరేఖ)** మానవత్వానికి మారు పేరుగ సత్యసాయిబాబా నిలిచారని,ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు.ఆదివారం సత్యసాయి బాబా జయంతి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో అధికారికంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో భగవాన్ సత్యసాయిబాబా చిత్రపటానికి ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటుచేసి తాగునీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగ విద్య వైద్యం ఇతర సేవ కార్యక్రమాలు చేస్తుందన్నారు.సత్య సాయిబాబా వారి శతవర్ష జయంతి ఉత్సవాన్ని ప్రభుత్వం తరపున నిర్వహించి కార్యక్రమానికి విచ్చేసి నటువంటి ట్రైనీ కలెక్టర్ కె.ప్రణయ్ కుమార్,ని సత్యసాయికమిటీ సభ్యులు సన్మానించి స్వామివారి జ్ఞాపికను ఇవ్వడమైంది ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్ డివైఎస్ఓ.వెంకటేష్, శివరాజ్ అడ్వకేట్ సత్యసాయి కమిటీ మెంబర్,ఆనంద్ చారి,విజయ్ కుమార్ కనిగిరి యూత్ కన్వీనర్ రవిచారి,వెంకట్ రెడ్డి,డాక్టర్ సచిన్,అవినాష్,మాజీ కౌన్సిలర్ మారుతీ,తది తరులు పాల్గొన్నారు.

## నేడు గండిపేట నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభం

**నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**గండిపేట,నవంబర్ 23(సూర్యరేఖ)**గండిపేట పేరుతో నూతనంగా ఏర్పాటుచేసిన ఎక్సైజ్ స్టేషన్ ను సోమవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎక్సైజ్ అకాడమీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన గండిపేట ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## నేడే ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ.

**ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**





**ఖమ్మం,నవంబర్23(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని దారుక బంజర గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నారు.సోమవారం ఉదయం 9:00 గంటలకు జరిగే ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు సినీ నిర్మాత నందమూరి రామకృష్ణ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తో పాటు వాసిరెడ్డి రామనాథం,కృష్ణా జిల్లా టిడిపి నాయకులు పలువురు పాల్గొనున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమైదయా నంద్ పాల్గొనున్నారు.నందమూరి యువసేన అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కల్లూరు మండల ప్రజలు పాల్గొనవలసిందిగా కోరారు.

## ప్రజలకు24 గంటలపాటు తాగునీటి సరఫర నిలిపివేయడం జరుగుతుంది.

**మహబూబ్ నగర్ మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాక అభియంత డి.శ్రీనివాస్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్23 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు త్రాగునీటి సరఫరా సోమవారం సాయంత్రం6:00 గంటల నుండి ఈనెల 25వ తేదీ మంగళవారం సాయంత్రం 6:00గంటల వరకు మొత్తం 24 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, మహబూబ్ నగర్ మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్య నిర్వాహక అభియాంత డి.శ్రీనివాస్ ఓప్రకటనలో తెలిపారు.ఎందుకు అనగా క్రిస్టియన్ పల్లీ,మహబూబ్ నగర్ దగ్గర 1200 ఎంఎం పైపు లైన్ నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా మార్చడం జరుగుతుందని,అందువలన ఇట్టిపని పూర్తి కావడానికి సుమారు 24 గంటలునీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది.ఈ కారణంగా రాంరెడ్డి గూడెం నీటి శుద్ధకరణ ప్లాంట్ నుండివెళ్ళే మహ బూబ్ నగర్ పురపలకకు పాక్షికంగా,మన్యంకొండ నీటిశుద్ధకరణ ప్లాంట్ నుండి వెల్లె మహబూబ్ నగర్ నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు, నారాయ ణపేట,మక్తల్,దేవరకద్ర పురపాలకలుకి పూర్తిగా నీటి సరఫరాలో అంతరాయం కావున ప్రజలందరూ సహకరించగలరని మామనవి తెలుపుతున్న కార్యనిర్వాహక అభియాంతడి శ్రీనివాస్ తెలిపారు.

## ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్..150 గ్రాముల గంజాయి స్వాధీనం

**సమాచారం అందించి నేరాల నియంత్రణకు సహకరించాలని ప్రజలకు సీఐ విజ్ఞప్తి..**




**మందమర్రి,నవంబర్23(సూర్యరేఖ)** ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి,వారి నుండి 150 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనపరచుకున్నామని పట్టణ సీఐ కే.శశిధర్ రెడ్డి తెలిపారు.ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, రామకృష్ణాపూర్ పోలీస్,లు సంయుక్తంగా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని వారిని అదుపులోకి తీసుకుని విచారించగా,కూలి పని చేసుకునే మంచిర్యాలకు చెందిన ఎస్ కె.గౌసియా (35)మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి,ఐటీఐ విద్యార్థి గంగాదరీ పృధ్వీతేజ(20)కు విక్రయించగా, అతను గంజాయిని యువతకు అమ్ముతున్నట్లు ఇద్దరు నిందితులు అంగీకరించారని,ఈ మేరకు వారి నుండి 150 గ్రాముల గంజాయి,రూ.1500 నగదు, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.యువత డ్రగ్స్ కు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా కోరారు.గంజాయి ఇతర మాదక ద్రవ్యాల కొనుగోలు,అమ్మకాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే,వెంటనే పోలీసులకు తెలుపాలని,సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మందమరి ఎస్సై ఎస్. రాజశేఖర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ విద్యకై కొట్లాడాలి






**పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్23 (సూర్యరేఖ)** అశేష ప్రజానికం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి దారి చూపే శాస్త్రీయ విద్యసాధనకై విద్యార్థులు మరింతగా పోరాడాలని సిపిఐ (ఎం ఎల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు.స్థానిక భగత్ సింగ్ భవన్ లో రెండవ రోజు జరిగిన నారాయణపేట్ జిల్లా పిడిఎస్ యూ మూడవ మహాసభలను ఆయన ప్రారంభించారు.సభ ప్రారంభం సూచికగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ జండా ఆవిష్కరణ చేయగా జిల్లా కార్యదర్శి బి.అజయ్ అమరవీరులకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణ మాట్లాడుతూ.. నేటి ఆశాస్త్రీయ విద్యా విధానం ప్రజలు ఎదురుకుంటున్న అనేక సమస్యలకు పరిస్కారం చూపలేక పోతున్నది. ప్రజల్లో మూడ విశ్వాసాలు పెంచి పోసిస్తున్నది. రైతులకు జరిగిన అన్యాయాలను స్త్రీపురుష అసమానతలను,స్త్రీలపై హింసను కండించలేక పోతున్నది. ఇలాంటి రూగ్మతలను కండిం చాలని ఎక్కడ మనకు బోదించే టీచర్స్ చెప్పరు. దింతో పాటు నేటి విద్యావ్యక్తులను స్వతంత్రాంగఆలోచించ నీయకుండా కేవలం పెట్టుబడి దారులకు గుమస్తాలుగా చెప్పింది. వినడానికి,తల ఊపడానికి పనికి వస్తున్నది తప్ప వారు కార్మికులను చేసే దోపిడీని ప్రశ్నించనియడం లేదు.ఇలాంటి విద్యా సమాజాన్ని పురోభివృది చెందనీయదు.పాతకాలం భావాలను కొనసాగిస్తు న్నది అన్నారు.కావున ఇలాంటి ఆశాస్త్రి యవిద్యను వృతి రేకించాలని నూతన శాస్త్రీయ విద్యా,శ్రమను గౌరవించే విద్యాకావాలని ప్రతి విద్యార్థి పోరాడాలని పిలుపునిచ్చారు.ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగేష్ మాట్లాడుతూ... విద్యారంగంలో రోజు రోజుకు సమస్యలు పెరిగిపో తున్నాయి.పాలకులు వాటిని పరిష్కరించడంలో దృష్టి పెట్టడం లేదన్నారు.ఇలా చేయడం వల్ల మన లాంటి పేద విద్యార్థులకు విద్యాదూరం అవుతుంది అన్నారు. అంటే డబ్బులు ఉన్నవారే చదువుకోవాలని పాలకులు చెపుతున్నట్టే అన్నారు.ఇలా చేస్తే గతంలో లాగా సమాజం వెనక్కి పోతుందనీ ఇంత నాగరికత సమాజంలో ఇలా చదువుకు దూరంకావడం అంటే పాలకులు సిగ్గుపడాలి అన్నారు.పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో అందరికీ విద్యా అందాలని తీవ్రమైన పోరాటాలు చేయాలనీ అన్నారు.సభలకు సంగీభవంగా టీ పిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్,పివైఎల్ జిల్లా నాయకులు కృష్ణ,అరుణోదయ జిల్లా నాయకురాలు లక్ష్మిప్రసంగించారు.ఈసభల్లో పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కె.పృద్వి,ఎస్.అనిల్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు ఎస్.సాయికుమార్ బి.అజయ్. జిల్లా ఉపాధ్యక్షులు గౌస్,సహాయ కార్యదర్శి ఎస్. సంధ్య బి.వెంకటేష్ బి.మహేష్,ఈ సభలకు సంగీభవంగా టీపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ పివైఎల్ జిల్లా నాయకులు కృష్ణ, అరుణోదయ జిల్లా నాయకురాలు లక్ష్మి ప్రసంగించారు.

# ఘనంగా సోక్లస్ట్-2025 క్రీడల ముగింపు వేడుకలు





**మందమర్రి,నవంబర్23(సూర్యరేఖ)** క్రీడా వాతావరణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నూతన క్రీడా విధానాలను అమలు చేసి ఏరియాలో నిర్వహించిన ప్రోత్సాహక క్రీడల్లో భాగంగా సోక్లస్ట్-2025 క్రీడల ముగింపు వేడుకను ఆదివారం ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో ఘనంగా నిర్వహించారు.క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఈ అండ్ ఎంఎం తిరుమలరావు,జిఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్ లకు,అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుండి విచ్చేసిన సింగరేణి అధికారులు, వారి కుటుంబ సభ్యులకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఘనస్వాగతం పలికారు. తదనంతరం మహిళ టెన్నిస్ డబుల్స్ ఫైనల్ ఆటలను అధికారులు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ఈ సోక్లస్ట్ (సింగరేణి ఆఫీసర్స్ క్లబ్స్ షటిల్,టేబుల్ టెన్నిస్ టెన్నికాయిట్,)తోపాటు లాన్ టెన్నిస్ క్రీడను కొత్తగా చేర్చడమైనదని,ఈ క్రీడలకు అనుమతి ఇచ్చిన సిఎండి బలరాం,సంస్థ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నెల 21 నుండి 23తారీఖు వరకు మూడు రోజులు సాగిన ఈ సోక్లస్ట్ ఆటల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని వారు అన్నారు.ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు.గెలుపుఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఈ ఆటలలో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని వారు కోరారు.ఇదే స్ఫూర్తితో ముందు ముందు నిర్వహించబోయే ఆటల్లో పాల్గొనాలని తెలిపారు. గత మూడు రోజులుగా సాగుతున్న క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.రఘు కుమార్ బి.పి.ఏ రీజినల్ సేఫ్టీ, భూపాలపల్లి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి,ఎస్ఓ టు జిఎం.లలితేంద్రప్రసాద్,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,అబ్దుల్ ఖాదీర్ ఏజెంట్ శాంతిఖని (సోక్లస్ట్ కోఆర్డినేటర్)అన్ని ఏరియాల సీనియర్ అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బీసీలకు రాజ్యాధికారం





**టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

**కామారెడ్డి,నవంబర్23(సూర్యరేఖ)** రాబోయే రోజుల్లో రాజకీయాల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యం లభించబోతుందని బీసీలు ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం బీసీలకు అవకాశం ఎంతో దూరంలో లేదని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా మాజీ మేయర్ కాంగ్రెస్ నేత ధర్మపురి సంజయ్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు దిగవంగత ధర్మపురి శ్రీనివాస్ డిఎస్ ను గుర్తుచేసుకున్నారు.ఆయన అతను రాజకీయ గురువాణి అన్నారు.ఆయననుండే తాను రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నానని డిఎస్ తో మహేష్ కుమార్ గౌడ్ కు ఉన్న గురుశిష్యుల బంధానికి సంబంధించిన జ్ఞాపకాలను మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా మెమరీ వేసుకున్నారు. తన రాజకీయ గురువు డిఎస్ చూపిన మార్గ దర్శకత్వంలో తాను మొదలుపెట్టిన ప్రయాణమే తనని ఈరోజు ఈ స్థానంలో నిలబెట్టిందని ఆయన మార్గదర్శకత్వం తనకిప్పుడు బలంగా పనిచేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.మున్నూరు కాపు సామాజిక వర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,తన సహకారం కూడా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ సభ వేదికపై మున్నూరుకాపు సామాజిక వర్గానికి హామీ ఇచ్చారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ధర్మపురి సంజయ్ సభకు హాజరై నా అతిథులు జిల్లా నలుమూలల నుంచి హాజరైన సంఘం ప్రతినిధులు కార్యకర్తల కరాతల ధ్వనుల మధ్య ధర్మపురి సంజయ్ ప్రమాణస్వీకారం చేశారు.కొత్తగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంకి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి,చిరంజీవి అభిమాన సంఘం రాష్ట్ర కార్యదర్శి బింగి మోహన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క మల్లేశం తోపాటు అభిమానులు పాల్గొన్నారు.

## ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) ఎన్నికలలో గెలిచిన విజేతలను సన్మానించిన, పసుమర్తి..




**ఖమ్మం,నవంబర్23 (సూర్యరేఖ)** ఖమ్మం నగరంలో ఇటీవల జరిగినటు వంటి ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన అభ్యర్థులకు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు"పసుమర్తి చంద్రరావు"ముఖ్యఅతిథిగా పాల్గొని ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్(వర్తక సంఘం ఎన్నికలలో)గెలిచిన అభ్యర్థులను ఖమ్మం నగర ఆర్యవైశ్య సోదరులతో కలిసి సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కమిటీ సభ్యులు మరియు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ కమిటీ సభ్యులు,ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో సత్తా చాటిన నారాయణపేట క్రీడాకారిణులు..



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్23 (సూర్యరేఖ)** హైదరాబాద్ అండర్-17 ఎస్జిఎఫ్ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్‌లో నారాయణపేట జిల్లా క్రీడాకారిణులు అద్భుత ప్రతిభకనబరిచారు. నవంబర్ 21నుండి 23వరకు హైదరాబాద్ లో ఈ పోటీలు జరిగాయి.నారాయణపేట జిల్లా నుండి మొత్తం 8మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

**జాతీయ స్థాయికి ఎంపిక..**

వీరిలో ముగ్గురు క్రీడాకారిణులు తమ అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ స్థాయి (జాతీయ స్థాయి) పోటీలకు ఎంపికయ్యారు.

**పతకాలు..**

మరో ముగ్గురు క్రీడా కారిణులు ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాలు (వెండి పతకాలు)కైవసం చేసుకున్నారు.

**అభినందనలు..**


రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,జిల్లాకు పేరు తెచ్చిన క్రీడా కారిణులను నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీవెంకటేష్ శెట్టి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వాట్సాప్ స్టేటస్ లేదా మెసేజ్ కోసం (చిన్న వెర్షన్)నారాయణపేట జిల్లాకు గర్వ కారణం! హైదరాబాద్ లో జరిగిన ఎస్జిఎఫ్ఐ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో మన జిల్లా బాలికల సత్తా

**జాతీయ స్థాయికి ఎంపిక..**

బలమని 53కేజీ గోల్డ్,ప్రియమణి 46కేజీ గోల్డ్,శివరంజని 72కేజీ గోల్డ్,సిల్వర్ మెడల్స్ సాధించారు.నికిత సిల్వర్ 40కేజీ శిరీష సిల్వర్ 43కేజీ,మౌనిక సిల్వర్ 49కేజీ నీరజ బ్రౌంజ్ 61కేజీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ డైసో వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.

## సారీ ఫంక్షన్‌లో చిన్నారులకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ ఆశీర్వాదం..





**రామయంపేట,నవంబర్23 (సూర్యరేఖ)**మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎ.పద్మ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె స్థానిక ఫంక్షన్‌లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజగౌడ్,మాజీ ఎంపీపీ కొత్తపల్లి.కిష్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,నాయకులు యాదగిరి దోతి.నారాయణ,శ్రీధర్ రెడ్డి లక్ష్మీనారాయణ జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.

# సుకన్య సమృద్ధి యోజన

**నేడు' మీ ఆడబిడ్డ కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరవండి.**
**మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోండి..**
**మీ ఆడబిడ్డ భవిష్యత్తుకు రూ.70లక్షల భరోసా..**
**గొప్ప పెట్టుబడికి మార్గం సుకన్య సమృద్ధి యోజన..**





**చేగుంట,నవంబర్ 23(సూర్యరేఖ)** ఆడపిల్లల భవిష్యత్తు ఆర్థికంగా స్థిరంగా ఉండాలనే తల్లిదండ్రుల ఆశకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఒక అద్భుతమైన పథకమే సుకన్య సమృద్ధి యోజన. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2015 జనవరి 22న బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించారు.మీ కుమార్తె ఉన్నత చదువుల కోసం లేదా వివాహ ఖర్చుల కోసం మీరు భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించారు.కేవలం తక్కువ మొత్తంతో పెట్టుబడి ప్రారంభించి, దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో డబ్బును కూడబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ఈ పథకం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఇది చాలా మంది పన్ను చెల్లింపుదారులకు అదనపు ఆకర్షణ.

**సుకన్య సమృద్ధి యోజన ప్రయోజనాలు..**

ఈ పథకం ద్వారా ఆడపిల్లల పుట్టిన తర్వాత నుంచే వారి భవిష్యత్తుకు ఆర్థిక పునాది వేయడానికి అవకాశం లభిస్తుంది.

**ప్రభుత్వ హామీ,సురక్షితమైన పెట్టుబడి..**

ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే హామీ ఇవ్వబడిన పథకం.మీ పెట్టుబడికి పూర్తి భద్రత ఉంటుంది. ఎలాంటి రిస్క్ ఉండదు.

**దీర్ఘకాలిక ప్రయోజనం..**

ఈ పథకం దీర్ఘకాలికంగా ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించబడింది.15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టి 21సంవత్సరాల మెచ్యూరిటీ కాలం తర్వాత పెద్ద మొత్తాన్ని పొందవచ్చు.ఈ ప్రయోజనాలన్నీ కలిపి సుకన్య సమృద్ధి యోజనను ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఒక అద్భుతమైన పెట్టుబడి అవకాశంగా మారుస్తున్నాయి.ఖాతా తెరిచే సమయానికి బాలిక వయస్సు10 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ ఉండాలి.బాలిక 11 సంవత్సరాలు దాటితే ఈ పథకానికి అర్హులు కారు.ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు బాలికల కోసం ఎస్ఎస్ వై ఖాతాను తెరవడానికి అనుమతి ఉంది.

**ఉదాహరణ..**

**నెలకు రూ.1,000 జమ చేస్తే..**

మీరు నెలకు రూ.1,000 చొప్పున 15 సంవత్సరాలు (మొత్తం 180 నెలలు) జమ చేస్తే,మీ మొత్తం పెట్టుబడి రూ.1,80,000 అవుతుంది.21 సంవత్సరాల మెచ్యూరిటీ సమయంలో,అంచనా వడ్డీ (ప్రస్తుత వడ్డీ రేటు 2శాతం ఆధారంగా) సుమారు రూ.3,74,612 అవుతుంది.అంటే,మీకు మొత్తం రూ.5,54,612 చేతికి వస్తాయి.

**సంవత్సరానికి రూ.1,50,000 జమ చేస్తే..**

మీరు ప్రతి సంవత్సరం గరిష్టంగా రూ.1,50,000 చొప్పున 15 సంవత్సరాలు జమ చేస్తే మీమొత్తం పెట్టుబడి రూ.22,50,000 అవుతుంది.21 సంవత్సరాల మెచ్యూరిటీ సమయంలో ప్రస్తుత వడ్డీ రేట్ల ప్రకారం మీకు అంచనాగా రూ.71 లక్షలకు పైగా మొత్తం చేతికి వచ్చే అవకాశం ఉంది.ఈ పథకం తల్లిదండ్రులకు ఎంతో ప్రశాంతతను అందిస్తుంది. మీరు ఇంకా మీ ఆడబిడ్డ కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరవకపోతే నేడే సమీపంలోని బ్యాంక్ లేదా పోస్టాఫీసును సందర్శించి,మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేయండి.

# వికలాంగుల చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

**తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్**



**మందమర్రి,నవంబర్23(సూర్యరేఖ)** వికలాంగుల జీవితాలను మెరుగుపరచేందుకు2016 వికలాంగుల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు సదస్సులు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని డిజబులిటీ బిల్లు 2016 వికలాంగుల చట్టాల ప్రకారంగా స్వచ్ఛంద సేవా సంస్థలు,ప్రజలకు వికలాంగుల చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.ఈ చట్టం కింద వికలాంగులకు న్యాయం,ఉపాధి, విద్య,సైగల భాషా అనువాదం వంటి హక్కులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అలాగే ఈ చట్టం వికలాంగుల ఆర్థిక, సామాజిక సంక్షేమానికి హామీ ఇస్తుందని, వివక్ష,దౌర్జన్యాలను ఎదుర్కోవడంలో హక్కులను రక్షించేందుకు సహాయపడుతుందని వికలాంగులకు వివిధ సంక్షేమ పథకాలు,హక్కుల విస్తృత అవగాహన కల్పించడం వలన వారు ఆపథకాల లాభాలను పొందగలుగుతారని స్పష్టం చేశారు. 2016బిల్లు ప్రకారంగా 21రకాల వికలాంగుల వ్యాధులను వికలాంగులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని వికలాంగుల చట్టం ప్రకారంగా ప్రతి వికలాంగుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని,వికలాంగుల పిల్లలకు6 నుండి18సంవత్సరాల వయసు కలవారికి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో 5శాతం రిజర్వేషన్ ప్రకారంగా సీట్లు కేటాయించి ఉచిత విద్యను అందించాలని,అలాగే బోర్డు ఎగ్జామ్ లో ఈ వికలాంగులకు 20 మార్కులకే వీళ్లు వీరికి పాస్ మార్కులు వర్తిస్తాయని వికలాంగులకు ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లను రిజర్వేషన్ కోటపై కేటాయించాలని,అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలి ఉద్యోగ అవకాశాలలో 4శాతం రిజర్వేషన్ కేటాయించాలని, ప్రభుత్వ భూములను వికలాంగులకు కేటాయించాలని అలాగే వికలాంగులను ఏదైనా వివక్షకు గురిచేసినా,చిన్న చూపు చూసినా, వేధించినా వికలాంగుల చట్టం ప్రకారంగా 6నెలల జైలు శిక్ష పదివేల జరిమానా విధించబడునని,కానీ 2016 వికలాంగుల చట్టాలు,బిల్లు ప్రకారంగా జీవోలన్నీ కాగితాలకే పరిమితమైనవని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2016 వికలాంగుల బిల్లును పూర్తిగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పాలన అధికారులు,ప్రజాప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రజా ప్రతినిధులు,వికలాంగుల చట్టాలను పూర్తిస్థాయిలో కఠిన తరం చేసి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఝాన్సీలింగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**రామయంపేట,నవంబర్23(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలాగ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామస్తులు ఆయనను ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు.ఆనంతరం డా.మోహన్ నాయక్ గ్రామంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్,మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలను దర్శించి పూలమాలలు వేసి అభివందనాలు చేశారు.అక్కడి నుంచి గ్రామస్తులు పార్టీ నాయకులు కలిసి ర్యాలీగా హెల్త్ క్యాంప్ ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ వైద్య శిభిరంలో వైద్యులు గ్రామస్తులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా.మోహన్ నాయక్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి,ప్రజారోగ్యం పట్ల






కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్లు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మారుతి సగర ను అభినందించి సన్మానించిన రాష్ట్ర, గ్రేటర్ సంఘం నాయకులు..




**హైదరాబాద్,నవంబర్23 (సూర్యరేఖ)** ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కోశాధికారిగా నియమితులైన అస్కాని మారుతి సగరను రాష్ట్ర సగర సంఘం గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం నాయకులు సన్మానించి అభినందించారు.సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆద్వర్యంలో మారుతి సగరను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్య క్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర,రాష్ట్ర గౌరవ సలహాదారులు కెపి రామ్ సగర,రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనే యులు సగర,చిలుక శ్రీనివాస్ సగర,దిండి శేఖర్ సగర,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు బంగారు ఆంజనేయులు సగర,కానిగంటి శ్రీనివాస్ సగర,గ్రేటర్ హైదరా బాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, తదితరులు ఉన్నారు.

# పెరగనున్న జనరల్ స్థానాలు

**ఖమ్మం:** గ్రామపంచాయతీల వారీగా సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలోనే రిజర్వేషన్లు ఖరారైనా, హైకోర్టు తీర్పుతో మారనుండగా తాము ఎంచుకున్న సీటు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే ఆందోళన వారిలో ఉంది. ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో పెద్దగా మార్పులు జరగకున్నా గత సెప్టెంబర్‌లో వెలువడిన రిజర్వేషన్లలో బీసీలకు కేటాయించిన 42శాతం స్థానాలు మారనున్నాయి. ప్రస్తుతం 22.3 శాతమే బీసీలకు రిజర్వ్ చేసి మిగిలిన 19.7శాతం సీట్లను జనరల్ స్థానాలకు కేటాయిస్తారు. అలాగే మహిళా రిజర్వేషన్లను శనివారం ఖరారు చేసిన నేపథ్యాన పూర్తిస్థాయి జాబితాను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు పంపనున్నారు. అనంతరం అధికారికంగా ప్రకటించి గెజిట్ పబ్లికేషన్ చేస్తారు.

**ఆ లెక్కలన్నీ పూర్తి..**

జిల్లాలో రిజర్వేషన్ల లెక్కింపు పూర్తయింది. శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పూర్తి కాగా.. శనివారం మహిళా రిజర్వేషన్లను లాటరీ ద్వారా ఖరారు చేశారు. ఆపై జిల్లా పంచాయతీ అధికారి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు నివేదిక పంపిస్తారు. అనంతరం అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటిస్తారు. డెడికేటెడ్ కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు చేయడానికి సెక్షన్ 9, 17, 146, 147, 175, 176ను సవరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేయాల్సిన వార్డు సభ్యులు, సర్పంచ్‌ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా రిజర్వేషన్ల లెక్కింపు చేపట్టారు.

**లెక్కల్లో ఆశావహులు**

స్థానిక సంస్థల ఎన్నికలపై ఆశావహులు ఆశలు పెట్టుకున్నారు. ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలే జరగనుండడంతో పోటీపై పార్టీలు అంచనాకు వస్తున్నాయి. ఎవరిని పోటీ చేయించాలన్న అంశంపై పార్టీలు లెక్కలు వేస్తుండగా.. కలిసొచ్చే స్థానాలపై నాయకులు దృష్టి సారించారు. గ్రామాల్లో తమ పట్టు నిరూపించుకనేందుకు ఇదే సరైన అవకాశంగా భావిస్తున్న నాయకులు ఇప్పటికే కార్యరంగంలోకి దూకారు.ల అయితే, సెప్టెంబర్‌తో పోలిస్తే ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో పెద్దగా మార్పులు ఉండవనే ఆలోచనతో ఆయా వర్గాల నాయకులు ఎక్కడి నుంచి బరిలో దిగాలన్న అంశంపై దృష్టి సారించారు. మరోపక్క జనరల్ స్థానాల సంఖ్య పెరగనుండడంతో ఆయా నేతలు కూడా బరిలో నిలిచేందుకు పావులు కదుపుతున్నారు. అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించగానే బరిలోకి దిగడంపై పార్టీ నేతలతో చర్చించేందుకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్‌లో ఖరారు చేసిన రిజర్వు స్థానాల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో దాదాపు మార్పులు ఉండవు. అయితే గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం సీట్లు ఖరారు చేశారు. ఇప్పుడు బీసీలకు 22.3శాతం ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. మిగిలిన 19.7శాతం జనరల్ స్థానాలకు కేటాయించారు. దీంతో గతంలో తగ్గిన జనరల్ కేటగిరీ స్థానాలు ఇప్పుడు పెరుగుతాయి. ఈనెల 24న వెలువడనున్న హైకోర్టు తీర్పు, మంత్రిమండలి సమావేశం అనంతరం రిజర్వేషన్లపై మరోసారి కసరత్తు చేసి ప్రకటించనున్నారు.

**డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా లెక్కింపు**


జిల్లాలో మొత్తం 571 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొత్తం సర్పంచ్ స్థానాల్లో 461 నాన్‌షెడ్యూల్ ఏరియాలో ఉండగా.. వీటిలో సగం జనరల్ స్థానాలు. మిగిలిన వాటిలో ఎస్సీలకు 110, ఎస్టీలకు 61, బీసీలకు 54 సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉంది. షెడ్యూల్ ఏరియాలోని 99 గ్రామపంచాయతీలు ఎస్టీలకు రిజర్వ్ అవుతాయి. వంద శాతం ఎస్టీ గ్రామపంచాయతీల్లో 11 జీపీలు వారికే ఖరారు కానున్నాయి.

# కుంటుపడిన అభివృద్ధి

**హాజీపూర్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఓటరు జాబితా సవరణకు షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి ఈ నెల 23వ తేదీ వరకూ ఓటరు జాబితాలను సవరించాలని ఆదేశాలిచ్చింది. 20న దరఖాస్తులు, అభ్యంతరాలను యంత్రాంగం స్వీకరించనున్నది. 21న పరిష్కరించనున్నది. 23న తుది ఓటరు జాబితా విడుదల చేసి, పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించనున్నది. డిసెంబర్ రెండో వారంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేసే అవకాశమున్నది. నెలలోగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే వీలుంది. ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లో రెండుసార్లు ఓటరు జాబితా సవరణ చేపడుతున్నది. సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర హైకోర్టు ఆదేశాలిచ్చిన విషయం విదితమే. ఆ మేరకు ఆగస్టులో ఓటరు జాబితా సవరణ చేసి.. తుది జాబితా ప్రదర్శించింది. ఎన్నికల నిర్వహణకు నామినేషన్‌ల పర్వం కూడా మొదలైంది. కానీ, బీసీ రిజర్వేషన్ల అంశంపై కోర్టుకు వెళ్లడం.. రిజర్వేషన్ల అమలుకు విడుదల చేసిన జీవో నంబర్ 29ను రద్దు చేస్తూ కీలక తీర్పునివ్వడంతో ప్రక్రియ మళ్లీ మొదటికి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్లే యంత్రాంగపై అనవసరమైన భారం పడుతుందన్న ఆరోపణలున్నాయి. 2019, జనవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగగా, అదే ఏడాది ఫిబ్రవరి 2న పాలకవర్గాల బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. వీరి పద వీ కాలం 2024 ఫిబ్రవరి ఒకటిన ముగిసింది. కానీ ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్నది. జీపీలను పట్టించుకునే వారు లేక సమస్యలు పే రుకుపోతున్నాయి. అభివృద్ధి కుంటుపడింది. 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం ఆగిపోయా యి. కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాల నిధులు గ్రామాలకు దక్కాలంటే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

**జిల్లాలో 306 జీపీల్లో..**

మంచిర్యాల జిల్లాలో 306 గ్రామ పంచాయతీలు, 2,680 వార్డులు ఉండగా, 3,76,676 మంది ఓటర్లున్నారు. ఇందుకుగాను 3,632 బ్యాలెట్ బాక్స్‌లు, 2,680 పోలింగ్ స్టేషన్లు, 7,527 మంది ఎన్నికల సిబ్బందిని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు.



# ప్రభాస్ 'ది రాజా సాబ్'.. రెబల్ సాబ్ సాంగ్ వచ్చేసింది!

%రెబల్ స్టార్, డార్లింగ్ ప్రభాస్ మారుతి డైరెక్షన్‌లో వస్తోన్న రొమాంటిక్ హారర్ కామెడీ థ్రిల్లర్ ది రాజాసాబ్. ఈచిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రభాస్ ఫ్యాన్స్ అయితే ఫుల్ ఖుషీ అయ్యారు. ఇక రిలీజ్ తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ జోరు పెంచారు. ఈ నేపథ్యంలోనే ది రాజాసాబ్ ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రెబల్‌సాబ్ పేరుతో ఈ ఫుల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాట రెబల్ స్టార్ ఫ్యాన్స్ తెగ ఊపేస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ సంక్రాంతి సందర్భంగా జనవరి 9న విడుదల కానుంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

# టాలీవుడ్ హారర్ థ్రిల్లర్.. సెన్సార్ పూర్తి




రవి, శ్రీయ తివారి జంటగా నటిస్తోన్న చిత్రం విచిత్ర. ఈ హారర్ థ్రిల్లర్ మూవీకి సైపుద్దీన్ మాలిక్ దర్శకత్వం వహిస్తున్నారు. సిస్ ఫిల్మ్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ మూవీ థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత సైపుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ..' "విచిత్ర మూవీ ఒక ఆత్మీయమైన అమ్మ సెంటిమెంట్ నేపథ్యంతో రూపొందించిన సినిమా. ప్రతి కుటుంబం తల్లి ప్రేమ, త్యాగం, బంధం గురించి ఆలోచించేలా చేసేలా హృదయాన్ని తాకే కథ. ఈ చిత్రాన్ని కుటుంబంతో కలిసి సంతోషంగా ఎంజాయ్ చేస్తూ చూసేలా తీశాం. ఫ్యామిలీ డ్రామాగా విచిత్ర నిలుస్తుందనే నమ్మకముంది. అమ్మ ప్రేమను, భావోద్వేగాన్ని, కుటుంబ విలువలను కొత్త కోణంలో చూపించబోతున్నాం.' అని అన్నారు. కాగా.. ఈ చిత్రంలో జ్యోతి అపూర్వ, 'బేబీ' శ్రీ హర్షిణి యసిక, రవి ప్రకాష్, సూర్య, ఛత్రపతికి శేఖర్, మీనా వాసన్ ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు నిజాని సంగీతమందించారు.

# ఆస్కార్ రేస్‌లో 'మహావతార్ నరసింహా'

## ఇండియన్ యానిమేషన్‌కు గ్లోబల్ గౌరవం

యానిమేషన్ రంగంలో కొత్త ట్రెండ్ సెట్ చేసిన 'మహావతార్ నరసింహా' సినిమా మరో ప్రతిష్ఠాత్మక ఘనతను అందుకుంది. మహావిష్ణువు అవతారమైన నరసింహుని పౌరాణిక కథను ఆధారంగా చేసుకుని తెరకెక్కిన ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ అత్యున్నత ప్రమాణాలతో రూపొందించారు. నరసింహుడి ఉగ్రరూపాన్ని తెరపై అద్భుతంగా ఆవిష్కరించిన తీరు నుంచి బలమైన ఎమోషనల్ నేరేషన్, భారీ స్థాయి విజువల్స్ అన్ని ఈ చిత్రాన్ని బ్లాక్‌బస్టర్‌గా నిలబెట్టాయి. కేవలం ?30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం సంచలనాలు సృష్టించింది. పాజిటివ్ మౌత్ టాక్‌తో ఈ సినిమా ?300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి ఇండియన్ యానిమేషన్ మూవీస్ రేంజ్‌ను మరో రేంజ్‌కి తీసుకెళ్లింది. ప్రత్యేకంగా నరసింహుడి ఎలివేషన్ సీన్స్‌కు వచ్చిన రెస్పాన్స్ అద్భుతం. వాటికి తగ్గట్టుగా ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉందని సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రివ్యూలు వెల్లువెత్తాయి. ఇక తాజాగా 'మహావతార్ నరసింహా' మరో గొప్ప గుర్తింపును అందుకుంది. రాబోయే 98వ అకాడమీ అవార్డ్స్ (%ాంఘ్మీతీం%) లో యానిమేషన్ కేటగిరీకి ఈ చిత్రం అధికారికంగా ఎంపికైనట్లు సమాచారం. ఈ విభాగంలో పాప్ డీమన్ హంటర్స్, ఇన్ఫినిటీ కాస్టెల్, అలాగే ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా వంటి సినిమాలు కూడా ఎంట్రీ సాధించాయి. ఈ జాబితాలో 'మహావతార్ నరసింహా' ఉండటం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ మొత్తం గర్వించే విషయంగా మారింది. అవార్డు గెలుస్తుందా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కష్టం అయినప్పటికీ, ఆస్కార్ ఎంపిక దశ వరకు రావడం కూడా ఏ యానిమేటెడ్ చిత్రానికైనా గొప్ప మైలురాయి. ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నదాని ప్రకారం ఈ గుర్తింపు భారతీయ యానిమేషన్ రంగానికి కొత్త ప్రోత్సాహం ఇస్తుందని, గ్లోబల్ స్టాండర్డ్స్‌ను చేరుకునే ప్రయత్నంలో ఉన్న అనేక స్టూడియోలుకు ఇది ఒక పాజిటివ్ ఎనర్జీగా మారనుందని అంటున్నారు. మైథలాజికల్ యానిమేషన్ సినిమాలకు కూడా ఇలాంటి అంతర్జాతీయ రీచ్ సాధ్యమని 'మహావతార్ నరసింహా' నిరూపించింది. ఇండియన్ యానిమేషన్ సినిమాల భవిష్యత్తుకు ఇది సరికొత్త దారిని చూపే ఘనతగా అభిమానులు భావిస్తున్నారు.





# అది చాలెంజ్‌తో కూడుకున్న పని.. హాట్ టాపిక్‌గా కీర్తిసురేశ్ కామెంట్స్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ కీర్తిసురేశ్ మహానటి సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ భామ తమిళం, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ బ్యూటీ ఫిట్‌నెస్‌పై కూడా మంచి ఫోకస్ పెడుతుందని తెలిసిందే.

ఈ ముద్దుగుమ్మ ఓ విషయంలో ఇప్పటికీ ఫైట్ చేస్తుందట. ఇంతకీ ఏమిటా విషయమనుకుంటున్నారా..? కీర్తిసురేశ్ మంచి ఫుడ్ లవర్. ఈ విషయంలో ఇబ్బంది పడుతుందట. ఓ చిట్ చాట్‌లో ఇదే విషయమై కీర్తిసురేశ్ మాట్లాడుతూ.. ఫుడ్‌పై నాకున్న ఇష్టాన్ని నియంత్రించుకునే విషయంలో నేనిప్పటికీ నాతో నేనే ఫైట్ చేస్తుంటానని.. కఠినమైన డైట్‌ను ఫాలో అవడం తనకు చాలెంజ్‌తో కూడుకున్న పని అని చెప్పింది కీర్తిసురేశ్.మొత్తానికి ఓ వైపు ఫుడ్ విషయంలో బ్యాలెన్స్ తప్పుతున్న ఫిజిక్ మెయింటైన్ చేయడంలో మాత్రం కీర్తిసురేశ్ కాంప్రమైజ్ అవడం లేదని ఈ బ్యూటీ లుక్స్ చూస్తే తెలిసిపోతుంది. ఫిట్‌నెస్ జర్నీ విషయంలో తన అభిమానులకు స్ఫూర్తిగా నిలిచే కీర్తిసురేశ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కీర్తిసురేశ్ ప్రస్తుతం తమిళంలో రివాల్వర్ రీటా సినిమాతోపాటు %ఖుఅఅఱజవసఱ% సినిమాలో నటిస్తుంది.

# అరుదైన గౌరవం: అజిత్ కుమార్‌కు 'జెంటిల్‌మన్ డ్రైవర్ ఆఫ్ ది ఇయర్ 2025' పురస్కారం!



2025 ఎ తమిళ అగ్ర కథానాయకుడు, కార్ రేసర్ అజిత్ కుమార్‌కి అరుదైన గౌరవం దక్కింది. సినీ ఐకాన్‌గా తన ప్రయాణంతో పాటు, ప్రొఫెషనల్ రేసర్‌గా ఆయన సాధించిన విజయాలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన 'జెంటిల్‌మన్ డ్రైవర్ ఆఫ్ ది ఇయర్ 2025' పురస్కారం లభించింది. ఇటలీలోని వెనిస్ నగరంలో జరిగిన ఈ వేడుకలో ఫిలిప్ చారియోల్ మోటార్‌స్పోర్ట్ గ్రూప్ ఈ గౌరవాన్ని అజిత్‌కు అందించింది. జీటీ రేసింగ్‌లో ప్రపంచ అగ్రగామిగా పరిగణించబడే ఎస్ఆర్ఓ మోటార్‌స్పోర్ట్స్ గ్రూప్ సీఈఓ స్టెఫాన్ రాటెల్ చేతుల మీదుగా అజిత్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవంలో అజిత్‌కు తోడుగా ఆయన సతీమణి నటి శాలిని కూడా ఉంది. ఈ అవార్డుకి సంబంధించిన క్షణాలను శాలిని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ.. "వ్యవస్థాపకుడు, రేసింగ్ డ్రైవర్ అయిన దివంగత ఫిలిప్ చారియోల్ గౌరవార్థం నా భర్తకు 'జెంటిల్‌మన్ డ్రైవర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డు అందుతున్న ఈ శుభ సందర్భంలో వెనిస్‌లో ఆయన పక్కన నిలబడటం గౌరవంగా భావిస్తున్నాను" అని శాలిని రాసుకొచ్చింది. ఈ పురస్కారం అందుకున్న అనంతరం అజిత్ కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడారు. "ఈ క్షణంలో నేను ఫిలిప్ చారియోల్‌ను గుర్తు చేసుకోవాలనుకుంటున్నాను. ఆయన చాలా దయగల, అద్భుతమైన వ్యక్తి అని విన్నాను. ఆయన జీవితంలో ఎదురైన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చారని తెలుసుకున్నాను. మోటార్‌స్పోర్ట్ ప్రపంచంలో నా అనుభవం ఎప్పుడూ ఉత్తేజకరంగా, సవాలుతో కూడుకున్నదిగా, మరియు ఆనందదాయకంగా ఉంది అని అజిత్ పేర్కొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,